కార్మికలోకం

నేపాల్ ప్రజా విజయం

మే 2006 మాసపత్రిక వెల: రూ.5

సామాజిక చైతన్య యాత్ర

ఎడిబి సమావేశాలను వ్యతిరేకిద్దాం

ఉద్యమించిన అంగన్‌వాడీలు



మేడే స్ఫూర్తికి పునరంకితమౌదాం!

మే డే శుభాకాంక్షలతో...

THE INDIAN NAVY CIVIL EMPLOYEE'S CO-OPERATIVE SOCIETY LTD., NO.B.1107

Naval Base - VISAKHAPATNAM - 14. Phone : 2592661, 2578000, Ex:2661.

సొసైటీ పురోగతి, అమలు జరుపుతున్న పథకాలు తే.31-3-2005 నాటికి

సభ్యులు	:	**10,322**	
సభ్యుల షేరు ధనం	:	7,24,05,215.00	రూపాయలు
పొదుపు ధనం	:	9,64,92,854.00	రూపాయలు
క్షేమనిధి	:	2,12,86,095.00	రూపాయలు
ఫిక్సిడ్ డిపోజిట్లు	:	32,62,88,609.00	రూపాయలు
రికరింగ్ డిపోజిట్లు	:	1,48,83,468.00	రూపాయలు
సభ్యులకిచ్చిన ఋణములు	:	54,68,46,179.00	రూపాయలు
లాభం (2004-05)	:	1,12,14,859.58	రూపాయలు
డిపోజిట్లపై వడ్డీ	:	9.5%	
ఋణాలపై వడ్డీ	:	11%	

అమలు జరుగుతున్న పథకాలు :

1. మరణించిన సభ్యుల కుటుంబాలకు 65 వేల రూపాయల ఆర్థిక సహాయం.
2. ప్రమాదవశాత్తు మరణించిన సభ్యుని కుటుంబానికి 3 లక్షల రూపాయల వ్యక్తిగత భీమా ఆర్థిక సహాయం.
3. సభ్యుల కుటుంబాలకు 15 వేల రూపాయల ఆరోగ్య భీమా.
4. చదువుకునే పిల్లల పేరున పొదుపు చేసినవారికి ఉచిత నోటు పుస్తకాలు.
5. ఉత్తమ మార్కులు సాధించిన సభ్యుల పిల్లలకు విద్యా ప్రోత్సాహకాలు.
6. చదువులో రాష్ట్రస్థాయి ర్యాంకుల సాధించిన సభ్యుల పిల్లలకు 30 వేల రూపాయల బహుమతులు.
7. సభ్యుల మూలవేతనానికి అనుగుణంగా ఒక లక్ష నుండి 1 లక్ష 80 వేల రూపాయలు ఋణాలు.

పాలక వర్గం

శ్రీ రెడ్డి వెంకటరావు, అధ్యక్షులు

శ్రీ పులమరశెట్టి జగ్గారావు	ఉపాధ్యక్షులు	**శ్రీ కె. ఫణిబాబు**	కార్యదర్శి
శ్రీ వాడమొదుల దానయ్య	డైరెక్టర్	**శ్రీ పి. అప్పలరాజు**	సహాయ కార్యదర్శి
శ్రీ కారి ముసలయ్య	డైరెక్టర్	**శ్రీ బండారు అచ్చంనాయుడు**	డైరెక్టర్
శ్రీ బోసా అప్పలరాజు	డైరెక్టర్	**శ్రీ తాడి కాంతారావు**	డైరెక్టర్
శ్రీ దండు సత్యం	డైరెక్టర్	**శ్రీ షేక్ మౌలానా**	డైరెక్టర్
శ్రీ ఒబ్బిన ఆనందరావు	డైరెక్టర్	**శ్రీ పురెడ్డి అచ్చన్న**	డైరెక్టర్
శ్రీ చెవ్వేటి ఆనందరావు	డైరెక్టర్	**శ్రీ ఆడారి రామకృష్ణ**	డైరెక్టర్

మే - 2006

కార్మికలోకం

సి.ఐ.టి.యు. ఆంధ్రప్రదేశ్ కమిటీ మాసపత్రిక

సంపుటి 21 సంచిక 05

విడి ప్రతి వెల : రూ. 5

సం॥ చందా : రూ. 50

విషయ సూచిక

సంపాదకీయం ---------------------- 1

కవర్‌స్టోరీ-

మేడే స్ఫూర్తికి పునరంకితమౌద్దాం!- -- 3-5

ఎస్‌బిఐ ఉద్యోగుల చరిత్రాత్మక సమ్మె -- 6

ఉద్యమ వార్తలు ---------------- 8-12

చదువుకుందాం పదండి... ----------- 14

సామాజిక సైకిల్‌యాత్ర ------------- -16

వృధా భరితం కాఫీ కార్మికుల జీవనం - 17

మేడే వేడుకలు ------------------- 18

ఎడిబిపై కార్మిక నిరసన ------------ 19

కథ- పెత్తనం ----------------- 20-21

అందరికీ హక్కులు కావాలి? మరి పిల్లలకో?-22

బహుముఖ దోపిడిలో బీడీ కార్మికులు-24-25

ట్రేడ్ యూనియన్ చైతన్యం... --------- 26

ప్రజా విజయం -------------------- 27

మృత్యు కూపాలైన మైక్రోఫైనాన్స్‌లు- 29-30

కవిత --------------------------- 31

ఎవరి సురక్ష కోసం ఈ యాత్ర ------- 32

మేనేజర్

కార్మికలోకం

యస్.వి.బి. స్మారక కేంద్రం, 1-1-60/4,
ఆర్టీసీ క్రాస్ రోడ్స్, ముషీరాబాద్, హైదరాబాద్ - 20.
ఫోన్ : 27612474 ఫ్యాక్స్ : 27610128

ఎడిటోరియల్ బోర్డు

ఎడిటర్ : వై. సిద్ధయ్య

సభ్యులు: పర్స సత్యనారాయణ, ఎస్.వీరయ్య, ఆర్.సుధాభాస్కర్, పి.రోజా, పి.రాజారావు, పి.అజయ్‌కుమార్, ఆర్.ఎస్.మూర్తి

మేనేజెరియల్ బోర్డు

మేనేజర్ : పి.రాజారావు

సభ్యులు: పర్స సత్యనారాయణ, టి.ఎన్.వి.రమణ, ఆర్.ఎస్.మూర్తి, అల్లూరి లోకేష్, వి.సదానందం

సంపాదకీయం

రెండేళ్ళ పాలనలో చేసిందేమిటి?

"నా రెండేళ్ళ పాలనలో మా ఊహలకు మించి ఫలితాలు సాధించాం" అంటున్నారు ముఖ్యమంత్రి వై.ఎస్.రాజశేఖరరెడ్డి. ఈనెల 11 నాటికి ఆయన ప్రభుత్వం ఏర్పడి 2 సంవత్సరాలు ముగుస్తాయి. ఎవరిపాలనకైనా ఎన్నికల వాగ్దానాల అమలు, ప్రజాస్వామ్యం, పారదర్శకత అనేవే బేరీజుకు గీటురాళ్ళు కావాలి.

2004 ఫిబ్రవరి ఎన్నికలలో కాంగి అధికారానికి రావటానికి కారణం టిడిపి ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా జరిగిన ప్రజాపోరాటాలు. ఈ సత్యాన్ని వై.ఎస్.రాజశేఖర రెడ్డి విస్మరించారు. అంటే రాష్ట్ర ప్రజలు, కార్మికవర్గానికి తన ప్రభుత్వం రుణపడి వుందన్న కృతజ్ఞత వారిలో లోపించింది.

తొలి సం॥లో ప్రజలకు అందుబాటులో వున్నారు. వివిధ తరగతుల ప్రజలు తండోపతండాలుగా హైదరాబాద్ తరలివచ్చారు. ఆయన క్యాంపు కార్యాలయం లేక్‌వ్యూ గెస్ట్‌హౌస్‌లో ప్రజల అర్జీలు స్వీకరించారు. ప్రజలు చెప్పేది విన్నారు. అక్కడికక్కడే అధికారులకు ఆజ్ఞలు జారీ చేశారు. ఈ ప్రజాస్వామిక ప్రక్రియ కొత్త ప్రభుత్వం పట్ల ఆశలు పెంచింది.

2వ సం॥రం ప్రపంచబ్యాంకుకు ప్రభుత్వం దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నది. ఎ.పి. పట్టణ సంస్కరణలు, సేవలపేర ప్రపంచబ్యాంకు పథకం ప్రభుత్వం ఆమోదించింది. నీటి మీటర్లు బిగించి మంచినీరురేటు రెట్టించేయనున్నారు. పారిశుధ్యం సేవలకు పౌరులపై పన్నువేయనున్నారు. ఆసియా డెవలప్‌మెంట్ బ్యాంకును అదనంగా నెత్తికి ఎత్తుకుంటున్నారు.

తన విధానాలు సృష్టిస్తున్న అసంతృప్తి ఉద్యమాలుగా మారటాన్ని ఈ సర్కారు సహించలేక పోతున్నది. ప్రజా ఉద్యమాల పట్ల అసహనం ప్రదర్శిస్తున్నది. ప్రభుత్వం కార్మికుల ఆశలను వమ్ము చేసిన తీరును పరిశీలిద్దాం.

అంగన్‌వాడీలకు ఇతర రాష్ట్రాలలోవలే వేతనం పెంచుతామని ఎన్నికల వాగ్ధానం చేశారు. మొదటి సంవత్సరం బడ్జెట్‌లో రూ.200-100 విదిలించారు. రెండున్నర గంటల పనిభారం వారినెత్తిన రుద్దారు. ఈ బడ్జెట్‌లో వేతనం పెంచుతానని ప్రకటించారు. ఆమేరకు జి.ఓ. ఇవ్వకుండా ముప్పతిప్పలు పెడుతున్నారు.

విద్యుత్‌రంగంలో కాంట్రాక్టు విధానంపై నమ్మకం లేదన్నారు. కాంగ్రెస్ అధికారం లోకి వస్తే వారిని రెగ్యులరైజ్ చేస్తామని ఆశపెట్టారు. వాగ్ధానం అమలు కాలేదు. గత బడ్జెట్ సమావేశాల సమయంలో విద్యుత్ కాంట్రాక్టు కార్మికులపై పోలీస్ కేసులు పెట్టారు.

గ్రామసేవకులను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తిస్తామని వరమిచ్చారు. తీరా అధికారంలోకి వచ్చాక ఈ వాగ్ధానం అమలు పరచలేమని ముఖ్యమంత్రి చేతులెత్తేశారు.

ఆర్టీసి పరిరక్షణకు శాశ్వత చర్యలు చేపడతామని అభయమిచ్చారు. అది జరక్కపోగా నష్టాలపేర 30డిపోలు మూసివేతకు రంగం సిద్ధమయింది. ఆర్టీసీ రూట్లలో ప్రైవేటు వాహనాలను అడ్డుకోలేదు. వాటిజోరు పెరిగింది. ఈ రంగంలో పర్మినెంట్ కార్మికుల సంఖ్యను తగ్గిస్తున్నారు. పనిభారంతో ఆ కార్మికులు బెంబేలెత్తుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో 20వేల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. 10వేల మంది కాంట్రాక్టు కార్మికులను రెగ్యులరైజ్ చేయాలి. ఈ అంశంపై ప్రభుత్వం మాట్లాడటం లేదు. కాంట్రాక్టు సిబ్బందికి ఇంటి అద్దె, డిఎ కత్తిరించాలని నిర్ణయించింది.

పారిశ్రామిక ఒప్పందాలను చూపి ఈరంగం దశ తిరిగిందంటున్నారు. జలయజ్ఞం ఆశచూపి సంక్షేమ పథకాలు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు కత్తిరిస్తున్నారు. అవినీతికి పాల్పడుతున్నారు. ఈ చర్యలను ప్రజలు సహించరు.

'ప్రపంచబ్యాంకు జీతగాడని' చంద్రబాబును తప్పుపట్టిన రాజశేఖరరెడ్డిగారు ఆ బాటనే నడుస్తూ ప్రజలను నమ్మించ వచ్చని భ్రమపడుతున్నారు. 2009 ఎన్నికలకు ఇంకా 3 సంవత్సరాల సమయం వున్నందున ఈలోగా ఏం చేసినా చెల్లుతుందన్న ఆలోచన పాలకులకు తలకెక్కినట్లుంది. ఈ స్థితిలో కాంగి, టిడిపి, బిజెపి విధానాలకు సరైన ప్రత్యామ్నాయం కావాలి. ఆ దిశలో ఆలోచించాలని రాష్ట్రంలోని ఉద్యోగులు, కార్మికులను కోరుతున్నాం.

...

కార్టూనీయం

వివిధ పత్రికల సౌజన్యంతో







ప్రత్యేకం

విశ్వమానవాళినే వుత్తేజపరిచి సమరశీల వర్గపోరాట పథంలో నడిపిస్తున్న స్ఫూర్తి ప్రధాత మేడే. ఎక్కడో చికాగోలోని కార్మికులు శ్రామికలోకపు కళ్యాణానికి తమకవోష్ణ రక్తధారలతో, భూగోళం నుదిటిపై విప్లవ సింధూరం దిద్దారు. ప్రపంచ కార్మికోద్యమాన్ని నూతన దశకు చేర్చారు. 120 సంవత్సరాలు గడిచినా ఆ చరిత్ర మసకబారలేదు. విప్లవోద్యమాలను మరింత పదునెక్కిస్తూ, మారుతున్న కాలంతో పాటు వచ్చే పలు అనుభవాలను తనలో ఇముడ్చుకుంటూ నవనవోన్మేషణమవుతున్నది. పైగా నేటి సామ్రాజ్యవాద ప్రపంచీకరణ భూతంపై వెరపులేకుండా తలపడేలా విశ్వాసాన్నిస్తున్నది. ప్రపంచ వ్యాపితంగా సాగుతున్న ఈ పోరులో కార్మికవర్గం అగ్రభాగాన నడుస్తున్నది. నేటి కార్మికవర్గానికి, పోరాడేశక్తులకు, యువతకు వేగుచుక్కగా మేడే నిలుస్తున్నది. మరో ప్రపంచం సాధ్యమేనన్న విశ్వాసం కలిగిస్తున్నది. మేడే ఘటనలను రేఖామాత్రంగా అవలోకనం చేసుకుందాం.

మేడే స్ఫూర్తికి పునరంకితమౌదాం!

చికాగోలో ఏం జరిగింది?

అది 1886- నాటికి చికాగో అమెరికాదేశంలో అతి పెద్ద పారిశ్రామిక కేంద్రం. సమరశీలకార్మిక పోరాటాలకు చిరునామా. ఉత్తుంగతరంగంలా ఎగసిపడుతున్న కార్మిక ఉద్యమాన్ని దెబ్బతీయాలని అక్కడి పెట్టుబడిదారులు, పాలకులు పొంచి వున్న కాలం. 8 గంటల పనిదినం సాధనకోసం మే1న దేశంలోని పలు పట్టణాలల్లో మూడున్నర లక్షలమంది ప్రదర్శనలు నిర్వహించారు. చికాగో ప్రదర్శనలోనే 8వేల మంది పాల్గొన్నారు. పాలకులు మరింత అప్రమత్తమయ్యారు.

మే3 - చికాగోలోని 'మెక్‌కార్నిక్ హార్వెస్టింగ్ వర్క్స్' సంస్థలో కార్మికుల సమ్మె ప్రదర్శనపై పోలీస్ కాల్పులు జరిపి ఒక కార్మికుడిని బలితీసుకున్నారు. పోలీసు కాల్పులకు నిరసనగా మే4న హే మార్కెట్ ప్రాంగణంలో సభ జరుగుతున్నది. సభికులకంటే ఎక్కువ సంఖ్యలో సాయుధ పోలీసులు, పోలీస్ ఏజెంట్లు అక్కడ మోహరించారు. పాలకవర్గం ఏజంట్లు పథకం ప్రకారం పోలీస్‌పై బాంబులు విసిరారు. ఒక పోలీస్ సార్జంట్ మరణించాడు. పాలకులకు అవకాశం దొరికింది. అక్కడి కార్మిక వర్గంపై సాయుధ పోలీస్ విరుచుకపడింది. కార్మికవర్గం వెనక్కి తగ్గలేదు. పోలీస్‌లతో తలపడ్డారు. ఈ పోరులో మరో 6మంది పోలీస్ అధికారులు, నల్గురు కార్మికులు మరణించారు. వందలాది కార్మికులు క్షతగాత్రులయ్యారు. 9 మంది కార్మికనేతలను అరెస్ట్ చేశారు. విచారణ తతంగం ముగించి 5 మందికి ఉరిశిక్ష వేశారు. 1987 నవంబర్ 11న కామ్రేడ్స్ ఆల్‌బర్ట్ పార్సన్, ఆగస్ట్‌స్పయిస్, జార్జిఎంగెల్, అడాల్ఫ్ ఫిజర్‌లను వురి తీశారు. 5వ కామ్రేడ్ లూయిజ్‌ల్వింగ్ వురిశిక్ష అమలుకు ముందే జైల్లో చనిపోయాడు. తమ పథకం పారినందుకు అక్కడి పాలకులు సంతృప్తి చెందారు. కార్మికోద్యమం సమసి పోయిందని సంబరపడ్డారు. కాని ఆ మేనెల పోరాటాల స్ఫూర్తి విశ్వవ్యాపితంగా విస్తరించి పలు దేశాలలో పెట్టుబడి దారీ వ్యవస్థకు గోరీకడుతుందని, వారు వూహించలేదు.

అంతర్జాతీయ సంఘీభావదినంగా మేడే :

ఈ విషాదవార్త బయటి ప్రపంచానికి ఆలస్యంగా చేరింది. 1889 జూలై 14న ప్యారిస్‌లో అంతర్జాతీయ శ్రామికుల సోషలిస్ట్ అసోసియేషన్ 2వ సభ (2వ ఇంటర్నేషనల్) జరిగింది. శ్రామికవర్గం మహోపాధ్యాయులు కారల్‌మార్క్స్, ఏంగెల్స్ ఇరువురూ ఆ సభలో పాల్గొన్నారు. హే మార్కెట్ మృతవీరుల స్మృత్యర్థం-ప్రతి సంవత్సరం మే1న 'అంతర్జాతీయ కార్మికవర్గ సంఘీభావ దినం'గా పాటించాలని ఆ సభ నిర్ణయించిం ది. 1890

మే1 నుండి యూరప్‌లోని పలు దేశాలలో మేడే ఆరంభమయింది. ఆయా దేశాల పాలకులు మేడేపై కక్షకట్టారు. 1891 మేడే ఫ్రార్మీస్ (ఫ్రాన్స్)లో మేడే ప్రదర్శనపై పోలీస్ కాల్పులు జరిపి 10 మంది ప్రదర్శకుల ప్రాణాలు బలిదీసుకున్నారు.

అయినా మేడే ప్రస్థానం ఆగలేదు. నేడది విశ్వవ్యాపితంగా జాతి, మత, వర్ణబేధాలు, రాజకీయ అనుబంధాలతో నిమిత్తం లేకుండా శ్రామికవర్గ దీక్షాదినంగా అత్యుత్సాహంగా జరుపుకుంటున్నారు. పునరుత్తేజితులౌతున్నారు.

నేపధ్యం:

1870 తర్వాత అమెరికాలో పారిశ్రామికీకరణ వేగవంతమయింది. కార్మికులు, కార్మికసంఘాలు, రాజకీయ పార్టీలు అంతేవేగంగా వృద్ధి చెందాయి. 1881లోనే 'అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్' ఏర్పడి దేశంలోనే అతి పెద్ద కార్మిక సంఘంగా ఆవిర్భవించింది. ఇదే కాలంలో 'సోషలిస్ట్ లేబరు పార్టీ' – అమెరికాలో ప్రఖ్యాతిగాంచిన మార్క్సిస్టు పార్టీగా అవతరించింది. అక్కడి కార్మికవర్గాన్ని వర్గపోరాటాల ఆలోచనలవైపు మళ్ళించేందుకు ముమ్మరంగా వారి ఉద్యమాలలో జోక్యం చేసుకుంది.

అమెరికన్ కార్మిక సంఘాలు 10 గంటల పనిదినం డిమాండు చేస్తుండగా అక్కడి కార్మికులు 8 గంటల పనిదినం కోర సాగారు.

మేం...... సూర్యరశ్మిని అనుభవించాలి.
పుష్పాల సౌరభాన్ని ఆస్వాదించాలి
ప్రకృతి అందుకు అవకాశమిచ్చింది
మేం... 8 గంటల పనికోరుతున్నాం.

ప్రతి కార్మికుడూ పరవశించి పాడుకున్న పాట ఇది.

"8 గంటల పని... 8 గంటల విశ్రాంతి, వినోదం... 8 గంటల నిద్ర!"

ఈ నినాదం అమెరికన్ కార్మికవర్గంలో కొత్త ఆశలు రేపింది. అన్ని స్థానిక యూనియన్లు ఈ డిమాండును అందుకున్నాయి. కార్మికులలో అపూర్వ స్పందన వెల్లివిరిసింది. సహజంగానే పెద్ద జాతీయ కార్మిక సంఘం 'అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబర్' ఈ డిమాండు సాధనలో అగ్రభాగాన నిలిచింది. ఈ డిమాండ్ సాధన ఒంటరిగా సాధ్యం కాదని నాయకత్వం గమనించింది. విడివిడిగా వున్న శ్రామిక మహిళలు, వర్ణ వివక్షత, వలసకార్మికులు, బాలకార్మికుల పోరాట స్రవంతలన్నిటినీ ఒకే ప్రవాహంగా మలచారు. సాధ్యమైతే శాంతియుతం – లేకుంటే వత్తిడితో సాధిస్తాం. – అంటూ కార్మికవర్గం ధైర్యంగా ప్రకటించారు. ప్రతివేదికపైనా తమ బ్యానర్ (ఎర్రజెండా) కట్టారు. మొదటిసారిగా నీగ్రోకార్మికులు, వలసకార్మికులు ఈ ప్రధాన ఉద్యమంలో కలిశారు. ఉద్యమం ఊపందుకుంది. మేడే ఘటనలకు దారి తీసింది.

భారత్‌లో మేడే :

దేశంలో పారిశ్రామిక పెట్టుబడి ఆలస్యంగా ప్రవేశించింది. 'శాస్త్రీయ సోషలిజం' సిద్ధాంత భావనలు 1920 తర్వాతే క్రమంగా కార్మికవర్గాన్ని తాకాయి. 1920లో జాతీయ కార్మిక సంస్థ ఎ.ఐ.టి.యు.సి. ఏర్పడింది. కానీ ఆసంస్థ మేడేని జరపాలని నిర్ణయించింది 1927లో మాత్రమే. పలు పోరాటాల ఫలితంగా భారత్‌లో 8గంటల పనిదినం1948 ఫ్యాక్టరీ చట్టం ద్వారానే సాధించారు.

భారతదేశంలో 1923లో తొలి మేడేని మద్రాసులో జరుపుకున్నారు. హిందుస్థాన్ లేబర్ కిసాన్ పార్టీ నాయకులు, తొలితరం కమ్యూనిస్టు సింగారువేలుచెట్టియార్ మేడే నిర్వహణకు నాయకత్వం వహించారు. మేడేకి శెలవు ప్రకటించాలని డిమాండ్ చేశారు.

పార్టీలతో, అనుబంధాలతో నిమిత్తం లేకుండా మేడేని దేశవ్యాపితంగా జరుపుకుంటున్నారు.

కొన్ని ప్రత్యేక అంశాలు :

యువకార్మికులే స్ఫూర్తి ప్రధాతలు :



హే మార్కెట్ ఘటనల నాటికి అమెరికాలో, యూరప్‌లో కార్మికులలో యువతీయువకులే ప్రబలమైన శక్తి. 8 గంటలకు పని దినాన్ని తగ్గించాలని పోరుకుదిగిందీ, 1886 నాటి పోలీసుల బాహా బాహీ పోరులో ప్రాణాలు కోల్పోయిందీ, వురికంబమెక్కింది యువ మార్క్సిస్టు యోధులే. వారంతా అసలు సిసలైన కార్మకవర్గ వీరులు. 'మాకు దయాభిక్షవద్దు న్యాయం కావాలని' కోరిన ధీరోదాత్తులు. తమకు వురితప్పదని తెలిసినా లక్ష్యంపట్ల చెదరని నమ్మకంతో నిలిచారు.

ఐఐటి., ఐఐఎం, ఐఎస్‌బి పట్టాలు పొందిన విద్యాధికులు, ఐ.టి. కంపనీలలో పని చేస్తున్నవారూ యువకార్మికులే. ప్రపంచీకరణకు ప్రీతిపాత్రులు. 8గంటల పనేకాదు 12గంటలైనా పని చేస్తాం. అదనపు డబ్బిస్తే 24గంటలైనా పనిలో వుంటామన్న వాతావరణం వుంది. సంవత్సరానికి రు.కోటి ఒకలక్ష వేతనం. ఇక అక్కడ కార్మిక చట్టాలేందుకు? కార్మికసంఘాలెందుకు? అక్కడ సాగేది 'బాసే సుప్రీం' నినాదం. శని, ఆదివారాలు తప్ప బయటి ప్రపంచంతో సంబంధం లేదు. కుటుంబం, ఆహారం, వినోదం, నిద్రకు సమయం దొరకటంలేదు. కొందరికయితే నెలలే గుర్తు రావటం లేదట. అయితే బాస్‌కు కోపం వస్తే పనిభద్రత హుష్‌కాకి! సమస్యలొస్తే పనిమానేయటం తప్ప మరో మార్గం లేదు. అందుకే వారికీ మేడే స్ఫూర్తి చేరాలి. వారికీ సంఘాలు కావాలి.

నేటి భారత కార్మికవర్గంలో కాంట్రాక్ట్, క్యాజువల్, డైలీవేజ్, పీస్‌రేట్ వగైరా కార్మికులు ప్రపంచీకరణ బాధితులు. ఎలాంటి చట్టబద్ధ రక్షణలేని పీడితులు. ఐ.టి.రంగం నిపుణులూ యువతీ

యువకులే. అంగన్‌వాడీలు, గ్రామసేవకులు, డ్వాక్రామహిళలు, భవననిర్మాణం, ఆటో తదితర రంగాలవారు అత్యధికులు చిన్న వయస్కులే. కార్పొరేట్ విద్య, వైద్య సంస్థలలో పనిచేసే వారూ విద్యాధికులైన యువతరమే. అవాంతరాలను అధిగమించి తమహక్కుల సాధనకు కార్మికోద్యమ ప్రధాన స్రవంతిలో కలుస్తున్నారు. వీరంతా మేడే స్ఫూర్తికి అంకితమయ్యేలా కృషి చేద్దాం.

బూర్జువా సిద్ధాంత ప్రభావం :

కార్మికవర్గంలో పాలకుల భావజాలా న్ని చొప్పించడం క్రొత్త కాదు. మేడేకి దారితీసిన ఘటనలపై నాటి అమెరికన్ కార్మికోద్యమంలో కొందరు ఈ ధోరణికి గురయ్యారు. నైట్స్ ఆఫ్ లేబర్' సంస్థ నాయకుడు చికాగో ఘటనలపై క్రింది ప్రకటన చేశాడు.. "హే మార్కెట్ అరాచక ఘటనలతో మాకు సంబంధం లేదు. అందులో పాల్గొన్న వారితో మాకు ఎలాంటి సంబంధం, అనుబంధం లేవు. చనిపోయిన వారి పట్ల మాకు ఎలాంటి సానుభూతిలేదు. చట్టాన్ని ఉల్లంఘించినవారు సమాజం పట్ల బాధ్యతలేని కుట్రదారులని వారేనని నిస్సిగ్గుగా ప్రకటించాడు.

హే మార్కెట్ పోరుకు నాయకత్వం వహించిన అమెరికన్ ఫెడరేషన్ ఆఫ్ లేబరు నాయకత్వంలో 1889 నాటికే విప్లవతత్వం నీరసించింది. మే1న ప్రతి సంవత్సరం విప్లవదినంగా పాటించ లేమని చేతులెత్తేసింది. దానిస్థానే సెప్టెంబరు 1న లేబరుడేగా పాటిస్తామని ప్రతిపాదించారు.

మన దేశంలో ప్రపంచీకరణ (పెట్టుబడిదారీ దోపిడి)కి వ్యతిరేకంగా కొన్ని కార్మిక సంఘాలు- ముఖ్యంగా సిఐటియు నిబద్ధతతో కృషి చేస్తున్నది. టీనా సిద్ధాంతాన్ని తిరస్కరిస్తున్నది. సోషలిజమే ప్రత్యామ్నాయం (సీటా) అని బలంగా నమ్ముతున్నది. ఆమేరకు సిఐటియు సమరశీల పోరాటాలకు కార్మికవర్గాన్ని సిద్ధం చేస్తున్నది. సామాజిక ప్రగతికి కార్మికవర్గం రాజకీయ కార్యాచరణలో పాల్గొనాలని విశ్వసిస్తున్నది.

అందుకు పూర్తి భిన్నంగా ఐఎన్‌టియుసి, బిఎంఎస్ వంటి సంస్థల నాయకత్వాలు ప్రపంచీకరణను ఆహ్వానిస్తున్నాయి. కార్మిక వర్గ సమ్మె పోరాటాలను వ్యతిరేకిస్తున్నాయి. కాంగ్రెస్, బిజెపి పాలకులుగా ఎవరున్నా ఈ నాయకత్వం 'బాధ్యతగల కార్మిక సంఘాల' పేర పాలకులకు ఊడిగం చేస్తున్నారు. సిఐటియు వంటి సమరశీల సంస్థలపై 'బాధ్యతలేని వారుగా" నిందలు వేస్తున్నారు. మేడే- అంతర్జాతీయ కార్మికవర్గ విప్లవవారసత్వం నుండి ఉత్తేజం పొందుదాం. పాలకులకు చెంచాగిరి చేస్తూ కార్మిక ఐక్యతకు హాని చేసే శక్తులపట్ల అప్రమత్తంగా వుందాం.



అంతర్జాతీయ అనుభవాలు :

ప్రపంచీకరణ వ్యతిరేకపోరులో లాటిన్ అమెరికాలో కార్మికవర్గం- ప్రజల పోరులో పునీతమైన 'ఎర్రజెండా, జైత్రయాత్ర'లు ముందుకే సాగుతున్నాయి. సామ్రాజ్యవాదుల దుర్గం అమెరికాలో జయప్రదమైన సబ్‌వే ట్రాన్స్‌పోర్టు కార్మికుల సమ్మె అక్కడి కార్మిక ఉద్యమం పునరుజ్జీవనం పొందుతున్న తీరు మనలో విశ్వాసం నింపుతున్నది. ఫ్రాన్స్‌లో టియు చట్టాన్ని నిర్వీర్యం చేయటాన్ని ప్రతిఘటించి విజయం సాధించిన యువ కార్మికులు, యూనివర్శిటీ విద్యార్థుల రాజీలేనిపోరు మన నమ్మకాన్ని పెంచుతున్నది. పొరుగున వున్న నేపాల్‌లో రాచరికాన్ని ఓడించి, ప్రజాస్వామ్య పునరుజ్జీవనం కోసం మహోద్యమాన్ని నడిపి పోరాడి సాధించుకున్న ప్రజా విజయం అపూర్వమైనది. మన లక్ష్యసాధన 'శాస్త్రీయ సోషలిజం' సాధనకు ఈ మేడే సందర్భంగా పునరంకితమౌదాం. సామ్రాజ్యవాద ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలను బెరుకులేకుండా సాగిద్దాం.

లెఫ్ట్ అండదండలు :

చికాగో కార్మికవర్గాన్ని 'శాస్త్రీయ షోషలిజం' సిద్ధాంతంతో అనుసంధానం చేసింది 'అమెరికన్ లేబర్ సోషలిస్ట్ పార్టీ'. ఇది అక్కడ ప్రముఖ మార్క్సిస్టు పార్టీ. చికాగో కార్మికవర్గాన్ని ఏకం చేయడంలో, 1886 మే నెల మొదటివారం పోరాటాలను అత్యున్నత స్థాయికి అభివృద్ధి చేయటంలో ఆ పార్టీ కృషి మరువలేనిది. మే 4న అరెస్టయిన వారిలో 8మంది ఆ విప్లవ పార్టీకి చెందిన యువ కార్మిక నేతలే. ఉరికంబం ఎక్కిందీ వారే. అంతిమంగా చికాగో ఘటనలను అంతర్జాతీయ స్థాయికి చేర్చింది మార్క్సిస్టు మహోపాధ్యాయులు మార్క్స్, ఎంగెల్స్‌లే. ఇది మేడే అనుభవాల నుండి మనం నేర్చుకుంటున్న పాఠం.

మన దేశంలో, రాష్ట్రంలోనూ కార్మికవర్గం పోరాటాలు విజయం సాధించటానికి వామపక్షాలు పలు రూపాలలో అండగా నిలస్తున్నాయి. 2005 సెప్టెంబరు 29 సమ్మెను జయప్రదం చేయటంలో ఆ పక్షాల మద్దతు కీలకమైనది. దేశంలో ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటానికి అండగా నిలిచిన రాజకీయశక్తి వామపక్షాలే. దోపిడీ వ్యతిరేక పోరాటంలో కార్మికవర్గం సాగించే పోరాటం ఈ దిశలో మరింత ముందుకు సాగటం అనివార్యం. ఈ మొత్తం కర్తవ్య సాధనలో యువ కార్మిక వర్గం చైతన్యయుతమైన, చురుకైన పాత్ర నిర్వహించాలని ఆశిద్దాం.

– వైఎస్.

ఎస్‌బిఐ ఉద్యోగుల చరిత్రాత్మక సమ్మె

సుమారు 2లక్షల 10వేల ఎస్‌బిఐ ఉద్యోగులు, అధికారులు ఏప్రిల్ 3నుండి 6రోజుల నిరవధిక సమ్మెచేశారు. పెన్షన్ సదుపాయానికి సవరణలు చేయాలనేది వారి డిమాండ్. దేశవ్యాపితంగా 9వేల బ్రాంచీలలో పని పూర్తిగా స్తంభించింది. ప్రభుత్వం దిగిరావటంతో సమ్మె విజయవంతంగా ముగిసింది. ఆలిండియా స్టేట్‌బ్యాంక్ ఆఫీసర్స్ ఫెడరేషన్, ఆలిండియా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ ఫెడరేషన్‌లు ఈ సమ్మెకు నాయకత్వం వహించాయి.

పెన్షన్ పథకం గురించి : భారతీయ స్టేట్ బ్యాంకు (ఎస్.బి.ఐ)లో పెన్షన్ పథకం అమలులో వుంది. (బ్రిటిషుపరిపాలన నుండి). 2005లో ముగిసిన 8వ వేతన సవరణ సందర్భంగా మిగిలిన బ్యాంకులలో పెన్షన్ పథకాన్ని సవరించేందుకు ఐబిఎం అంగీకరించింది. ఎస్‌బిఐలో పెన్షన్ పథకం 1992 తర్వాత సవరించబడలేదు. ఫ్యామిలీ పెన్షన్‌ను గత 20సంవత్సరాల నుండి సవరించలేదు. మరణించిన ఉద్యోగి కుటుంబానికి రు. 300నుండి వెయ్యి మధ్య వుంది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో పెన్షన్ మొత్తంపై పరిమితి వుంది. గరిష్ట మొత్తం రూ.5600. ఇతర బ్యాంకులలో ఉద్యోగి తన ఆఖరి 10నెలల సరాసరి జీతంలో 50శాతం బేసిక్ పెన్షన్‌గా పొందుతాడు. ఈ మొత్తంపైన ఎటువంటి పరిమితి లేదు. గత 14 సంవత్సరాలుగా ఉద్యోగ, అధికారుల సంఘాలు పెన్షన్ సవరణ కోరుతూ అనేక ఆందోళనలు, చర్చలు జరిపినా ఫలితం లేదు. చివరికి నాలుగు ప్రధానమైన డిమాండ్లతో ముందుగానే సమ్మె నోటీసు ఇచ్చారు.

ఉద్యోగులు, అధికారుల డిమాండును స్టేట్‌బ్యాంక్ యాజమాన్యం అంగీకరించింది. దీనికయ్యే వ్యయాన్ని బ్యాంకే భరిస్తుంది. రిజర్వ్ బ్యాంకు కూడా అభ్యంతరం లేదని చెప్పింది. తనకు అదనంగా ఒక్కపైసా కూడా భారం లేకపోయినా కేంద్రప్రభుత్వం, ప్రత్యేకించి ఆర్థిక మంత్రి ఈ ప్రతిపాదనలను త్రోసిపుచ్చారు. పెన్షన్ సవరణ చేసే ప్రసక్తే లేదన్నారు. ఈ డిమాండ్లు అంగీకరిస్తే ఇతర బ్యాంకు ఉద్యోగులు, అధికారుల నుండి ఇలాంటి డిమాండ్లే వచ్చే ప్రమాదముందని వాదించారు. ఈ మొండివైఖరి వెనకవున్న అసలు కారణం ప్రపంచబ్యాంకు విధానాలు. సంక్షేమ పథకాలలో కోత విధించాలనీ, ప్రత్యేకించి పెన్షన్ లాంటి బాధ్యతల నుండి ప్రభుత్వాలు తప్పుకోవాలనీ, కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని తీసుకురావాలనీ ప్రపంచబ్యాంకు అనేక దేశాల ప్రభుత్వాలపై ఒత్తిడి తెస్తోంది.

సిఐటియు జాతీయ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ చిత్తబ్రత మజుందార్ ఆర్థికమంత్రికి ఈ సమస్యపై లేఖ వ్రాశారు. సిపిఐ(ఎం) పొలిట్‌బ్యూరో ఈ సమ్మెను సమర్థిస్తూ ప్రకటన చేసింది. బ్యాంకింగ్ రంగంలోని నూరుశాతం ఉద్యోగ, అధికారులకు ప్రాతినిధ్యం వహిస్తున్న 9 సంఘాల వేదిక యుఎఫ్‌బియు తన పూర్తి మద్దతును ప్రకటించింది. అవసరమైతే దేశవ్యాపితంగా ఒకరోజు సమ్మె జరపాలని నిర్ణయిం చింది. అనేక ఇతర కేంద్ర కార్మిక సంఘాలు తమ మద్దతు ప్రకటించాయి.

సమ్మె అనగానే ఈమధ్య మీడియా మొదలు కోర్టుల దాకా కార్మిక, ఉద్యోగవర్గంపై దాడి చేయటం పరిపాటిగా మారింది. ఢిల్లీ హైకోర్టులో కోర్టు చర్చల ద్వారా సామరస్యంగా సమస్య పరిష్కరించుకోమంది. పద్నాలుగు సంవత్సరాల అనుభవం తర్వాత చర్చలపై తమకు నమ్మకం లేదని ఉద్యోగసంఘాలు చెప్పాయి. ఈ పరిస్థితిలో కోర్టు తాను జోక్యం చేసుకోనని చెప్పాల్సి వచ్చింది.

సమ్మె విజయానికి ప్రధాన కారణం డిమాండ్లు న్యాయబద్ధమైనవి కావటం. భూత, భవిష్యత్, వర్తమాన తరాలకు సంబంధించినది కావటం. రెండవ కారణం ఉద్యోగులు, అధికారుల ఐక్యత. ఆరురోజులు సమ్మె జరిగినా, సమ్మె జరిగిన కాలానికి జీతాలు రావని తెలిసినా మొక్కవోని దీక్షతో, ఐక్యతతో పోరాటాన్ని సాగించారు. సమ్మె ప్రభావం వ్యాపారవర్గాలపైనా, సాధారణ ప్రజానీకంపైనా తీవ్రంగా వుండటంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. ఇతర కార్మికసంఘాల సంఘీభావం దీనికి తోడయ్యింది. “ఎంతటి వ్యతిరేక పరిస్థితులున్నా కార్మికులు, ఉద్యోగులలో సంపూర్ణ ఐక్యత, ఇతర సంఘాల, తరగతుల సంఘీభావంతో పోరాటం ద్వారా కార్మికవర్గం తమ డిమాండ్లను సాధించుకోవచ్చని ఈ సమ్మె తెలియజేస్తోంది. స్టేట్ బ్యాంక్ ఉద్యోగుల సమ్మె యావత్ దేశ కార్మికవర్గానికి స్ఫూర్తినిస్తుందని ఆశిద్దాం!

★

మేడే శుభాకాంక్షలతో...

ISO 9002 COMPANY

RVA

SRI KRISHNA PHARMACEUTICALS LTD.

Manufacturers & Exporters

- Paracetamol I.P., B.P., U.S.P.
- Paracetamol - Direct Compressible
- Domperidone B.P.
- Domperidone Maleate B.P.

ISO 9002 COMPANY

ANSI-RAB QMS ACCREDITED

SRI KRISHNA DRUGS LIMITED

Manufacturers & Exporters

- Folic Acid I.P., B.P., U.S.P., J.P.
- Vitamin B_1 Mono
- Vitamin B_2
- Enalapril Maleate U.S.P., E.P., I.P.

American Quality Assessors

C-4, Industrial Area, Uppal, Hyderabad - 500 039, INDIA,
Ph : +91-40-7201101 (4 lines)
Fax : +91-40-7204470/7205432;
E-mail : skg@gnhyd-skgroup.global.net.in

ఉద్యమ వార్తలు

సిమెంటు, ఐరన్ ధరలు తగ్గించాలి



పెంచిన సిమెంటు, ఐరన్ ధరలు తగ్గించాలని, రోజు కూలిరేట్లు నిత్యావసర వస్తువుల ధరల కనుగుణంగా పెంచాలని, అర్హతగల వారందరికీ తెల్లరేషన్‌కార్డులివ్వాలని, ఇండ్లస్థలాలు కేటాయించి నిరుపేద కూలీలందరికీ ఇండ్లు కట్టించాలని డిమాండ్ చేస్తూ బిల్డింగ్‌వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఇల్లందు ఎమ్మార్వో కార్యాలయం ముందు భారీ ప్రదర్శన, ధర్నా జరిగింది.

యూనియన్ అధ్యక్షులు కె.నాగరాజు అధ్యక్షత వహించారు. సిఐటియు డివిజన్ నాయకులు ఎస్ఎ.నబి, పట్టణ కార్యదర్శి బి.కుటుంబరావు, అధ్యక్షులు కటకం రాజయ్యలు మాట్లాడారు. తక్షణమే పెరిగిన ధరలను తగ్గించాలని, భవన నిర్మాణ కార్మికులకు పనులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమానికి వార్డుమెంబరు సంజయ్‌కుమార్, సిఐటియు నాయకులు టి.క్రిష్ణ, పిట్టల రవి, సౌమ్య, కొమరయ్య, పాపారావు, కనకయ్య, రత్నం, రంగన్న తదితరులు నాయకత్వం వహించారు.

సరోజ్ చౌధురి స్మారక సభ



మార్చి 25న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి ముఖ్యవక్తగా "బీమా, బ్యాంకింగ్, రిటైల్ రంగాల్లో విదేశీ పెట్టుబడులు ఎవరి మేలు కోసం?" అనే అంశంపై ప్రసంగించారు. పి.విద్యాసాగరరెడ్డి అధ్యక్షులు ఐసిఇయు కన్వీనర్, ఎం.రామదాస్ అధ్యక్షులు ఐసిఇయు మంచిర్యాల, వి.కాంచనమాల వుమెన్స్ సబ్ కమిటీ కరీంనగర్, కె.వేణుగోపాల్ జనరల్ సెక్రటరీ (ఐసిఇయు) కరీంనరర్ పాల్గొన్నారు.

సమగ్రచట్టం చేయాలి

వరంగల్‌జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్క్‌షాపు జె.రాములు అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్‌షాపుకు ముఖ్య అతిధిగా విచ్చేసిన కోటంరాజు మాట్లాడుతూ ఎందరికో భవనాలు నిర్మించే వీరికి వుండటానికి నిలువనీడ కరువైపోయిందని విమర్శించారు. ప్రభుత్వం యిటీవల ప్రకటించిన ఇందిరమ్మ గృహపథకం కింద భవననిర్మాణ కార్మికులందరికి ఇండ్లు మంజూరు చేయాలని, సంక్షేమపథకాలు వీరికి అందేటట్లు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోటంరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆర్. డబ్ల్యు.ఎస్. కాంట్రాక్ట్ కార్మికుల జిల్లా సమావేశం శివార్ల రవి అధ్యక్షతన హన్మకొండ పబ్లిక్‌గార్డెన్‌లో జరిగింది. ఈ సమావేశమునకు ముఖ్యఅతిధిగా హాజరైన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎ.వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆర్.డబ్ల్యు.ఎస్. విభాగంలో ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్న కాంట్రాక్ట్ చేతి పంపుమెకానిక్‌ల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్మిక వ్యతిరేక విధానాన్ని విడనాడి, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వంపై వత్తిడి తెచ్చేలా కార్మికులు అందరు సంఘటితం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశము నకు జిల్లా సిఐటియు కోశాధికారి రావుల నర్సింహ్మా మరియు చేతి పంపు మెకానిక్‌ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల రాజకుమార్, ఉపాధ్యక్షులు ఎనుగుల ప్రతాప్, కోశాధికారి పాములపర్తి సత్య నారాయణ మరియు 50 మండలాల మెకానిక్‌లు హాజరయ్యారు.

ఉద్యమ వార్తలు

బోర్‌మెకానిక్స్‌కు పెండింగ్ వేతనాలు ఇవ్వండి

పి.ఆర్-ఎస్.ఇకి జిల్లా కలెక్టర్ ఆదేశాలు

ఆంధ్రప్రదేశ్ రూరల్ వాటర్ స్కీమ్ (పి.ఆర్ ఆధ్వర్యంలో) చేతి బోరింగ్ కాంట్రాక్టు మెకానిక్స్ జిల్లాలో తమకు 8నుండి 10 నెలల వేతనాలు పెండింగ్‌లో వున్నాయని, వాటిని ఇప్పించాలని జిల్లా కలెక్టర్ మహేశ్‌దత్ ఎక్కాను కలిశారు. జిల్లా కలెక్టర్ వీరి పెండింగ్ వేతనాలు ఇచ్చేలా చర్యలు తీసుకోమని పి.ఆర్.-ఎస్.ఇకి ఆదేశించారు. జిల్లా కలెక్టర్‌ను సిఐటియు జిల్లా ప్రధానకార్యదర్శి యం.చుక్కయ్య నాయకత్వంలో శివార్లరవి అధ్యక్షులు, ఎడ్ల రాజ్‌కుమార్ ప్రధానకార్యదర్శి తదితరులు కలిశారు.

ఆటోలకు, కార్లు, జీపులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

కర్నూలునగరంలోని ఆటోలకు, జీపులకు, కార్లకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని ఎ.పి.ఆటో & ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఆటో యూనియన్ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.ఎ.సుంకన్న, కె.ప్రభాకర్‌లు మాట్లాడారు. కలెక్టర్‌గారు స్పందిస్తూ సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆటో యూనియన్ సిఐటియు నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యు.ఎ.సుంకన్న, కె.ప్రభాకర్, నాయకులు వెంకటస్వామి పాల్గొన్నారు.

ఫారెస్టు వాచర్స్‌ని పనిలోకి తీసుకోవాలి

తొలగించిన ఫారెస్టు వాచర్స్‌ని పనిలోకి తీసుకొవాలని, కనీస వేతనాలు నెలనెల ఇవ్వాలని, అవినీతిపరుడైన రేంజ్ అధికారి దామోదర్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 19న కలెక్టర్ కార్యాలయం ముందు ఫారెస్టు వాచర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భగా ఫారెస్టు వాచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిఐటియు నగర కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ ఫండ్స్ లేవనే కారణంతో అవినీతిరేంజ్ అధికారి దామోదర్ 42మంది కార్మికులను తొలగించడం అన్యాయమని, కార్మికుల వేతనాలను తప్పుడు లెక్కల ద్వారా కాజేస్తున్నాడని, అలాంటి అధికారులను తొలగించకుండా కార్మికులను తొలగించడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులను తొలగించిన దానిపై జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకోవాలని డిమాండు చేశారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జి.కొమరయ్య, ఎం.మల్లయ్య, ఎం.చేరాలు, కుమారస్వామి, కోటి, రాజు, వెంకటేశ్వర్లు, డి.ఉప్పలయ్య, వి.కొమరయ్యలతో పాటు వివిధ రేంజ్ వాచర్స్ పాల్గొన్నారు.

రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియా

నల్లగొండజిల్లా, భువనగిరి మండలం ప్రీమియర్ ఎక్స్‌ప్లోజివ్ పెద్దకందుకూరు కంపెనీ కార్మికుడు గడ్డిమీది సాగర్ కంపెనీ ఆవరణలో వ్యాన్ ఢీకొట్టడం వల్ల మార్చి 29న మృతి చెందాడు. ఆ కార్మికుని కుటుంబానికి తగిన నష్టపరిహారం చెల్లించాలని సిఐటియు, ఇతర కార్మిక సంఘాలను కలుపుకొని పెద్దఎత్తున ఆందోళన చేశారు. కంపెనీ యాజమాన్యం స్పందించి మరణించిన సాగర్ కుటుంబానికి 10లక్షల రూపాయల నష్టపరిహారాన్ని అంగీకరించింది. దీనితోపాటు ఆ కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పిస్తూ, మృతిచెందిన సాగర్ పొందే వేతనాన్ని చెల్లించేందుకు కూడా యాజమాన్యం అంగీకరించడం జరిగింది. యూనియన్లు సాధించిన అట్టి విజయాన్ని ఆ కంపెనీ కార్మికవర్గంతో పాటు, ఆ ప్రాంత ప్రజానీకం హర్షధ్వనాలు తెలియజేశారు. యాజమాన్యంతో జరిగిన చర్చలలో సిఐటియు యూనియన్ అధ్యక్షులు మందుల వెంకటయ్య, కార్యదర్శి సుబ్బారు సత్యనారాయణ, ఇతర ఆఫీసుబేరర్లతోపాటు, ఇతర సంఘాలకు సంబంధించిన నాయకులు చెన్నకేశవులు, రాజేశ్వర్, బాహోనర్సింహ్మా, గ్రామసర్పంచ్ గవ్వల రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమ వార్తలు

బీడీ కార్మికుల ఇండ్లపై హామీ ఇవ్వాలి

వరంగల్‌జిల్లాలో బీడీ కార్మికుల ఇండ్ల సమస్య పరిష్కరించాలని ఎ.పి.బీడీ & సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లాకమిటీ ఆధ్వర్యంలో ఏప్రిల్ 13న జిల్లా కలెక్టరేట్ వద్ద రిలేనిరాహారదీక్షలు జరిగాయి. ఈ దీక్షలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి ప్రారంభించారు.

బీడీ కార్మికులకు ఆర్ఐఎస్ స్కీమ్ కింద జిల్లాలో 2561 మంది అయిదువేల చొప్పున డిడిలు కట్టిన వారికి, ఇంటిగ్రేటెడ్ హౌసింగ్ స్కీమ్ కింద 494ఇండ్లు, ఇవి పోను జిల్లాకు 10వేల ఇండ్లు ఇస్తామని ప్రకటించిన ఇండ్లను అర్హులైన వారందరికి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

రిలేనిరాహారదీక్షలలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య, బీడీ & సిగార్ వర్కర్స్ యూనియన్ నగర ప్రధాన కార్యదర్శి పి.అన్నపూర్ణ, యూనియన్ నగర నాయకులు దయ్యాల లక్ష్మి, వేల్పుల సారంగపాణి, ఎండి గౌసియా, దామశాంత, కూనమల్ల సుజాత, రాచర్ల విజయ, వై.శకుంతల, ఇ.సూరమ్మ, జి.పద్మ, ఎస్.వణమ్మ, జి.సదాశివుడు, సదానందం, సట్ల పుష్పలత, 15మంది పాల్గొన్నారు. వీరికి మద్దతుగా జిల్లా నలుమూలల నుండి వందలాదిమంది కార్మికులు ఈ దీక్షలలో పాల్గొన్నారు.

నివాసప్రాంతాల సమస్యలు పరిష్కరించాలి

నల్గొండజిల్లా బీబీనగర్ మండలంలోని పారిశ్రామిక కార్మికులకు, అసంఘటితరంగ కార్మికులకు ఇండ్లు, ఇండ్లస్థలాలు, రేషన్‌కార్డులు వెంటనే ఇవ్వాలని సిఐటియు బీబీనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో మార్చి మొదటివారంలో 300మంది కార్మికులతో మండల కేంద్రంలో ప్రదర్శన, ఎమ్మార్వో ఆఫీసు వద్ద ధర్నా నిర్వహించింది. ఈ ధర్నాలో పాల్గొన్న సిఐటియు డివిజన్ ప్రధాన కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల సిఐటియు అధ్యక్షులు వంగూరి శంకరులు మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు ఎం.శ్రీనివాసరావు, జి.సత్యనారాయణ, సి.లాలయ్యగౌడ్, కె.దేవేందర్‌రెడ్డి, డి.రాంచందర్, జి.దర్శన్, ఎం.గోపాల్, కె.ఆనంద్ రెడ్డి, ఆర్.అశోక్, ఎం.మల్లేశం, సి.హెచ్.శ్రీశైలం, జె.పెంటయ్య, శ్రీశైలం, ఎం.క్రిష్ణ, టి.మల్లేష్, టి.భాస్కర్, శారద, కమల, ధనలక్ష్మి, వసంత, హేమలత తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ముట్టడి



వరంగల్ జిల్లాలో వారంరోజుల రిలేనిరాహారదీక్షల ముగింపుగా సిఐటియు ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ పికెటింగ్ జరిగింది. ఉదయం 9.45 గంటల నుండి ప్రారంభమయ్యి 3గంటల వరకు ఈ పికెటింగ్ కొనసాగింది. ఎ.పి.బీడీ& సిగార్ వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగింది.

జిల్లాలో డిడిలు కట్టిన వారి డబ్బులు కోటి 28లక్షలు ప్రభుత్వం వద్ద వుంచుకున్నది. గత రెండునెల్లక్రితం 2561మంది ఇండ్ల విషయంలో ఏ సమాధానం చెప్పిందో అదే ఇపుడూ చెబుతుందని, ఏమాత్రం ప్రగతి సాధించలేదని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.చుక్కయ్య విమర్శించారు.

జిల్లా నలుమూలల నుండి వచ్చిన సుమారు వెయ్యిమంది బీడీ కార్మికులు డిఆర్ఓ శ్రీనివాస్‌ను నిలేశారు. జిల్లా కలెక్టరేట్ గేట్లు త్రోసుకొని కలెక్టరేట్‌లోకి వెళ్ళి మరీ అధికారిని నిలేశారు.

బీడీ కార్మికులనుద్దేశించి డిఆర్ఓ మాట్లాడినా ఏమాత్రం బీడీ కార్మికులను తృప్తిపరచలేకపోయారు. కరీంనగర్, మెదక్‌లో 7861 ఇండ్లు ఎలా మంజూరు అయ్యాయని కార్మికులు నిలేశారు. ఏదిఏమైనా పదిరోజుల్లో బీడీ కార్మికుల ఇండ్ల విషయమై సమాచారం చెబుతానని డిఆర్ఓ హామీ ఇచ్చారు. అయినా బీడీ కార్మికులు నేడే స్పష్టం చేయాలని పికెటింగ్ కొనసాగించారు.

పికెటింగ్ చేస్తున్న బీడీ వర్కర్స్, సిఐటియు జిల్లా నాయకులు ఎం.చుక్కయ్య, పి.నాగేశ్వరరావు, రాష్ట్ర నాయకులు జి.జ్యోతి, ఎస్.రమ, నర్సింహ, పి.అన్నపూర్ణ, దయ్యాల లక్ష్మి, సత్తిరెడ్డి, బందు సాయిలు, బ్రహ్మచారి తదితరులను అరెస్టు చేసి విడుదల చేశారు.

సిఐటియు కౌన్సిల్ సమావేశాలు

జులై 15-18, 2006 - రాంచీ

సిఐటియు జనరల్ కౌన్సిల్ జులై 15నుండి 18వరకు రాంచీలో సమావేశం కానుంది. సిఐటియు జార్ఖండ్ రాష్ట్ర కమిటీ ఆతిధ్యం నిర్వహిస్తోంది. ఆంధ్రరాష్ట్రంలో కౌన్సిల్ సభ్యులు సమావేశాలకు సంసిద్ధులు కండి.

రిటైల్‌రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వద్దు

రిటైల్‌రంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వస్తే మన దేశంలోని రిటైల్‌రంగంపై ఆధారపడ్డ వ్యాపారులు ప్రత్యక్షంగాను, పరోక్షంగాను వీధిన పడతారని ఖమ్మం న్యాయవాది జక్కంపూడి నాగేశ్వరరావు అన్నారు.

ఏప్రిల్ 16న సిఐటియు, చాంబర్ ఆఫ్ కామర్స్ ఆధ్వర్యంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు చారుగుండ్ల దేవిప్రసాద్ అధ్యక్షతన ఆర్యావైశ్య సత్రంలో సదస్సు జరిగింది. ముఖ్యవక్తగా జక్కంపూడి నాగేశ్వరరావు మాట్లాడుతూ డబ్ల్యుటిఓ, ప్రపంచబ్యాంకు షరతులకు పాలకవర్గాలు తలొగ్గి దేశ ఆర్థిక స్వావలంబనను దెబ్బ తీస్తుందని అన్నారు. దీంతో ఉపాధి అవకాశాలు మరింత కోల్పోయే ప్రమాదం ఉందని అన్నారు. కొనుగోలు శక్తినిపెంచి అభివృద్ధికి దోహద పడాలన్నారు. భారత మార్కెట్ వ్యవస్థ దెబ్బ తీయటానికి 2005లో వాల్‌మార్ట్ వ్యాపారులు 35 దేశాల్లో తమ వ్యాపారులను కొనసాగించి, ఆయా దేశాల రిటైల్‌రంగాలను తీవ్రంగా నష్టపరిచారని సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎజె.రమేష్ అన్నారు. ఈ కార్యక్రమానికి సిఐటియు డివిజన్ కార్యదర్శి భీమవరపు వెంకటరెడ్డి, టౌన్ అధ్యక్ష, కార్యదర్శులు ఎంబి.ధర్నారెడ్డి, కొండిశెట్టి క్రిష్ణమూర్తి, వ్యాపారస్తులు ముదిగొండ నాగేశ్వరరావు, జిఎస్.శంకర్‌రావు, పి.వాసు, రాము, ఉమా, రమేష్, నాగరాజు, శివన్నారాయణ, గోపాలక్రిష్ణ, తదితరులు పాల్గొన్నారు.

వరంగల్‌జిల్లా డోర్నకల్ ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పిస్తున్న భవననిర్మాణ సంఘం నాయకులు వెంకటేశ్వర్లు, వస్త్రారాం, రాము.

చలివేంద్రం ప్రారంభం

రామంతపూర్‌లో సిఐటియు ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశాం. ఈ చలివేంద్రంను ఉప్పల్ ఎస్.ఐ. రవీందర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐటియు సిటీ కార్యదర్శి మన్నె నర్సింహరెడ్డి, సిఐటియు రామంతపూర్ నాయకులు కాంతారావు, ధర్మరావు, క్రిష్ణమూర్తి, కుమార్, వరలక్ష్మి, పద్మ, మోహన్‌రావు, ఉమా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడారు.

నిర్వహణ సిబ్బంది శాశ్వత నియామకాలు జరపాలి



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఇరిగేషన్, ఆర్&బి, పంచాయతీరాజ్ శాఖల్లో మెయింటినెన్సు సిబ్బంది శాశ్వత పోస్టుల మంజురుకై సదస్సు జరిగింది. హైదరాబాద్‌లో జరిగిన ఈ సదస్సుకు మిర్యాలగూడా శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ప్రధానవక్తగా సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.రోజా, రాష్ట్ర సంఘం గౌరవాధ్యక్షులు కొండ్రగుంట వెంకటేశ్వర్లు పాల్గొని ప్రసంగించారు. రాష్ట్ర సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి వీరభద్రం సదస్సుకు అధ్యక్షత వహించారు. మల్లిఖార్జునరావు, పి.వి.ఎస్.శాస్త్రి నివేదికను, తీర్మానాలను ప్రవేశపెట్టారు. జి.వి.ఆంజనేయులు, రమణయ్య, జనార్ధన్‌రెడ్డి సదస్సులో ప్రసంగించారు. జిల్లాలో సదస్సులు, రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం నిర్వహణకు కార్యక్రమం వేసుకున్నారు.

ఉద్యమ వార్తలు

భవన నిర్మాణ కార్మికుల బంద్



తమకు సమగ్రచట్టం అమలు చేయాలని, సిమెంట్, స్టీలురేటు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఎపి బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో భవన నిర్మాణ కార్మికులు తిరుపతిలో నిర్వహించిన బంద్ విజయవంతమైంది. పట్టణమంతా భవన నిర్మాణ కార్మికులు కట్టడాల పనులు నిలిపేసి బంద్‌లో పాల్గొన్నారు. ముందుగా మున్సిపల్ కార్యాలయం నుంచి భారీ ప్రదర్శన సాగింది. ఆర్‌డిఓ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముఖ్య అతిధిగా వచ్చిన సిఐటియు రాష్ట్ర కార్యదర్శి లక్ష్మయ్య, రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె.కుమార్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు.

ఈ కార్యక్రమానికి సిఐటియు పట్టణ కార్యదర్శి వాడ గంగరాజు అధ్యక్షత వహించారు. ఈ ధర్నాలో సిఐటియు పట్టణాధ్యక్షులు వి.నాగరాజు, యూనియన్ నాయకులు కృష్ణ, చిన్న, రామకృష్ణ, చంద్రశేఖర్, వెంకటేష్, మనోహర్, హరి, నాగరాజు, తిరుపాల్, వెంకటరమణ, రామ్‌కోటి, పద్మనాభ, వెంకటముని, వాసు, సుందరం పాల్గొన్నారు. ఆరువందల మంది కార్మికులు బంద్‌లో పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం ఆర్‌డిఓకు, సూపరింటెండ్‌కు వినతిపత్రం సమర్పించారు.

నవరత్నాలు

బి.హెచ్.ఇ.ఎల్-	భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
బి.పి.సి.ఎల్-	భారత్ పెట్రోలియమ్ కంపెనీ లిమిటెడ్
జి.ఎ.ఐ.ఎల్ (గేల్)-	గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
హెచ్.పి.సి.ఎల్-	హిందూస్థాన్ పెట్రోలియమ్ కంపెనీ లిమిటెడ్
ఐ.ఓ.సి.-	ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్
ఎం.టి.ఎన్.ఎల్-	మహానగర్ టెలిఫోన్ నిగమ్ లిమిటెడ్
ఎన్.టి.పి.సి.-	నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్
ఓ.ఎన్.జి.సి.-	ఆయిల్ అండ్ నాచ్యురల్ గ్యాస్ లిమిటెడ్
ఎస్.ఎ.ఐ.ఎల్ (సేల్) -	స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

అత్యధిక లాభాలు సంపాదించే సంస్థలు కావటంతో వీటిని నవరత్నాలు అంటున్నారు. ఇవికాక మరో 44 కంపెనీలను మినీ రత్నాలుగా పేర్కొంటున్నారు.

మహాసభలు

కనీసవేతనాలు ఇవ్వాలి

ఎ.పి. స్టేట్ అగ్రికల్చర్ కోపరేటివ్ సొసైటీస్ ఎంప్లాయీస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 4వ మహాసభ ఏప్రిల్ 22-23 తేదీలలో మెదక్‌జిల్లా సంగారెడ్డిలో జరిగింది. ఈ మహాసభలను సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎస్.పుణ్యవతి ప్రారంభించారు. అంతర్జాతీయంగా అమెరికన్ సామ్రాజ్యవాదం దుందుడుకుగా వ్యవహరిస్తూ ప్రత్యక్షంగా, పరోక్షంగా మూడో ప్రపంచ దేశాలను దోపిడీ చేస్తున్నదని తన ప్రారంభోపన్యాసంలో చెప్పారు. దేశంలోని మన్‌మోహన్‌సింగ్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి లొంగిపోతున్నదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గత ప్రభుత్వాల మాదిరిగానే ప్రైవేటీకరణ విధానాలను అనుసరిస్తున్నాయన్నారు. సహకార వ్యవస్థను కాపాడుకోవటానికి పిఎసిఎస్ ఉద్యోగులకు చేసే పోరాటాలకు సిఐటియు మద్దతును ప్రకటించారు.

రైతుసంఘం ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డి పిఎసిఎస్ ఉద్యోగులు, రైతులు కలిసి ఐక్యంగా సహకార వ్యవస్థను కాపాడుకోవటానికి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. రైతులకు అవసరమైన మేరకు రుణాలు ఇస్తే సహకార సంఘాలు మనుగడ సాగిస్తాయని చెప్పారు. పరపతేతర సేవలను సహకార సంఘాల ద్వారా అందించాలని, జయతిఘోష్ కమిషన్ సిఫార్సులను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

ఆహ్వాన సంఘం అధ్యక్షులు, డిసిసిబి చైర్మన్ నర్సిరెడ్డి, సంగారెడ్డి ఎంఎల్ఎ తూర్పు జయప్రకాష్‌రెడ్డి మహాసభ లో పాల్గొని పిఎసిఎస్ ఉద్యోగులకు తమ మద్దతును తెలిపారు.

పునర్‌వ్యవస్తీకరించిన సంఘాలలో కనీసవేతనాలను అమలు చేస్తూ జి.ఓ.ఇవ్వాలని, డిసిసిబి ఖాళీలలోకి సీనియర్ కార్యదర్శులను తీసుకోవాలనీ, పి.ఎఫ్. సౌకర్యాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర మహాసభ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ తీర్మానించింది. నష్టాలు వచ్చే సంఘాలను మూసివేయాలని, ఉద్యోగులను తొలగించాలని చేసిన వైద్యనాథన్ కమిటీ సిఫార్సులను తిరస్కరించాలని కోరింది. మతోన్మాదాన్ని ప్రేరేపించే శక్తుల పట్ల ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని మహాసభ పిలుపునిచ్చింది.

యూనియన్ ఆఫీసుబేరర్లుగా మహాసభ ఈ క్రింది వారిని ఏకగ్రీవంగా ఎన్నుకుంది. **గౌరవాధ్యక్షులు** పి.అజయ్‌కుమార్, **అధ్యక్షులు** ఎం.డి.సర్దార్, **ఉపాధ్యక్షులు** సన్యాసిదొర, ఫక్రుద్దీన్, టి.వీరభద్ర రావు; **ప్రధాన కార్యదర్శి** టి.గంగరాజు, **ఉపప్రధాన కార్యదర్శులు** పి.సత్యనారాయణ, డి.పూర్ణచంద్రరావు, సి.ఆర్.వి. ప్రసాద్; **ఆర్గనైజింగ్ కార్యదర్శులు** ఎన్.మొగిలి, ఎస్.బాల్‌రెడ్డి; **కోశాధికారి** కె.కోటీశ్వరరావు. మరో 26మందిని కమిటీ సభ్యులుగా మహాసభ ఎన్నుకుంది.

With Best Compliments
on the occassion of May Day

H.S.L. LABOUR & STAFF UNION
HINDUSTAN SHIPYARD LTD.,

Gandhigram, VISKHAPATNAM - 530 005.

చదువుకుందాం పదండి...



హాయ్ పిల్లలూ..,

మే నెల 31న అంతర్జాతీయ బాలల దినోత్సవం. పిల్లలంతా బడికి పోవాలనేది ప్రభుత్వ ఆలోచన. కానీ ఆ ఆలోచనను అమలు చేయటంలో మాత్రం ప్రభుత్వం సీరియస్‌గా పనిచేయట్లేదు. చట్టాలను రూపకల్పనచేసే సచివాలయం నుండి, టీ బంకు వరకు అన్ని చోట్లా బాలకార్మికులు మనకు కనిపిస్తూనే ఉన్నారు. గ్రామాల్లో పిల్లలు పశువుల కాపరులుగా పనిచేస్తే, పట్టణాల్లో బాల కార్మికులుగా బతుకుతున్నారు. అందుకే పిల్లలంతా ఒక నిర్ణయానికి రావాలి. బాల కార్మికులతో పనిచేయించే పెద్దవాళ్ళతో మనం మాట్లాడకూడదు. దీన్ని ఇప్పటి నుండే అమలు చేద్దాం. ఎలాగంటే, చాలామంది ఇళ్ళలో చిన్న పిల్లలను పనిమనుషులుగా పెట్టుకుని అంట్లు తోమించటం, ఇతర పనులు చేయించటం చేస్తుంటారు. అటువంటి వాళ్ళకు ముందుగా మనం చెప్పాలి. అప్పటికీ వాళ్ళు వినకపోతే "ఆంటీ, ఇకనుండి మీ ఇంటికి మేము రాము, మీకూ-మాకూ రాం రాం..." అనిచెప్పాలి. అయితే వాళ్ళ పిల్లలతో స్నేహం మాత్రం మానకూడదు. ప్రతిరోజూ స్కూల్లో ఆ పిల్లలతో "మీ మమ్మీ, డాడీ చేసే పని తప్పు..." అంటూ గుర్తు చేయాలి. అప్పుడు ఆ పిల్లలు సాయంత్రం ఇంటికి వెళ్లాక వాళ్ల మమ్మీ, డాడీతో చెపుతారు. ఈ విధంగా ప్రతిరోజూ మనం చెపుతుంటే వాళ్ళు కచ్చితంగా మారతారు.

ఇక టీ స్టాల్లో పనిచేసే పిల్లలు కనిపిస్తే, ఆ దుకాణం యజమానితో చెప్పాలి. "ఇలా చిన్నపిల్లలతో పనిచేయించటం తప్పు. వాళ్ళను పనిలో పెట్టుకుంటే మేం మీ దుకాణానికి రాము..." అని. అంతటితో సరిపోదు. ఇంట్లో మన పెద్దలతో కూడా చెప్పి ఆ దుకాణానికి వెళ్ళకుండా చేయాలి. వీలైతే మన పక్కింటి ఆంటీ, అంకుల్‌తో కూడా చెప్పి వాళ్ళూ వెళ్ళకుండా మాన్పించాలి. ఈ విధంగా చేయటం ద్వారా యజమాని తన తప్పు తెలుసుకుని వాళ్ళను పనిలోకి తీసుకోడు.

ఇక వేసవి సెలవుల్లో మనం తాతయ్య, అమ్మమ్మల ఊరు వెళ్ళినప్పుడు అక్కడ పనిచేసే పశువుల కాపరులకు మంచి విషయాలు చెప్పాలి. చదువుకుంటే మంచి ఉద్యోగం చేసుకోవచ్చు, మంచి తిండి తినొచ్చు... అని వాళ్ళకు వివరంగా చెప్పాలి. అంతేకాదు, వాళ్ళ తల్లిదండ్రులను కలిసి పిల్లలను ప్రభుత్వ హాస్టళ్లలో చేర్పిస్తే ఖర్చు తక్కువతో చదివించవచ్చని తెలియచెప్పాలి.

ఇలా మన వంతు ప్రయత్నం చేయాలి. ఇలా చేస్తే వెంటనే వాళ్ళల్లో మార్పు వస్తుందని అనుకోకూడదు. అయితే కొంత కాలం ప్రయత్నం చేస్తే తప్పకుండా మార్పు వస్తుంది. హైదరాబాద్‌లోని శ్రీనగర్ కాలనీలో ఐదు సంవత్సరాల లా కోర్సు చేస్తున్న సృజన ఇటువంటి ప్రయత్నం తన ఫ్రెండ్స్‌తో కలిసి చేసింది. మొదట్లో వాళ్ళ ఇళ్ళలోని తల్లిదండ్రులే ఆ పిల్లల్ని తిట్టారు. అయినా వాళ్ళు బాధపడకుండా వాళ్ళ ప్రయత్నం చేశారు. ఇలా ఒకరోజు, రెండు రోజులు కాదు, ఏడాది పాటు చేశారు. అప్పటికి వాళ్ళ కాలనీలో కొంతమార్పు వచ్చింది. చిన్నపిల్లలతో మనం చెప్పించుకోవటం ఏంటి? అనేభావనతో వాళ్ళ ఇళ్ళల్లో పనిపిల్లలను పెట్టుకోవటం మానేశారు. పెద్దవాళ్ళతోనే పని చేయించుకుంటున్నారు. ఈ మార్పుకు కారణమైన ఆ పిల్లల తల్లిదండ్రులు ఇప్పుడు గొప్పగా "మా పిల్లలే ఈ విషయంలో చాలా కష్టపడి పనిచేశారు..." అని గర్వంగా చెప్పుకుంటున్నారు. పిల్లలూ, మీరూ మీ వంతు ప్రయత్నం చేయండి.

- సౌగంధి

ది. ఏలూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్

నెం.1356, అగ్రహారం, ఏలూరు - 1

రిజర్వు బ్యాంక్ అజమాయిషీలో గల బ్యాంక్

ఫిక్స్‌డ్ డిపాజిట్లపై

1 సంవత్సరమునకు	8.0%
2 సంవత్సరములకు	7.5%
3 సంవత్సరములు ఆపైన	7.5%

ప॥గో॥జిల్లా ఎన్‌ఎస్‌సి/ కిసాన్ ఇందిరా వికాస్ పత్రాలపై సత్వర ఋణ సౌకర్యం వడ్డీ 12%

మహిళలకు సీనియర్ సిటిజన్స్ 60 సంవత్సరాలు దాటిన వారికి 1 సం॥ 2 సం॥లు మరియు 3 సం॥లు ఆపైన డిపాజిట్లకు 0.5% వడ్డీ అధికం.

బంగారు ఆభరణాలపై ఋణ సదుపాయం, వడ్డీ 9.5% మాత్రమే

వి.వి.బసవేశ్వరరావు
M.Com., D.C.R.S.
చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్

అంబికా ప్రసాద్
ఛైర్మన్

రోడ్డు వాహన డ్రైవర్లకు హెచ్చరిక!



కాపలా లేని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద సురక్షిత నియమాలు పాటించండి

సెక్షన్ 131 మోటారు వాహనముల చట్ట ప్రకారం
రోడ్డు వాహన డ్రైవర్లు
కాపలాదార్లు లేని రైల్వే క్రాసింగ్‌ల వద్ద

ఆగాలి

రైలు రావటంలేదని నిర్ధారించుకోవటానికి
పట్టాలకు ఇరువైపులా

చూడాలి

రైలు రావడం లేదని నిర్ధారించుకొన్న
తిరువాతనే వాహనాన్ని ముందుకు

దాటించాలి

కాపలా లేని రైల్వే లెవల్ క్రాసింగ్‌ల వద్ద మీరు అప్రమత్తంగా వ్యవహరించడం వలన భద్రత చేకూరుతుంది. మీ నిర్లక్ష్యం భయానక పరిణామాలకు దారితీయవచ్చును. అమాయక ప్రాణాలు బలైపోతాయి. ఆస్తి నష్టం సంభవిస్తుంది. వాహనాల రాకపోకలకు ఆటంకం కలుగుతుంది.

దక్షిణ మధ్య రైల్వే

చిరునవ్వుతో వినియోగదార్లకు సేవలందిస్తోంది

సామాజిక న్యాయం

తిరుగుబాటు బావుటా సామాజిక సైకిల్‌యాత్ర

"నీ బాంచన్‌దొరా కాల్మొక్తా" అంటూ మా తాతలు దొరల ముందు చెప్పులు వేసుకొని నడిచేవారు కాదు. మా అమ్మమ్మలు హోటళ్ళకు వెళ్ళి అగ్రకులాలకు, దళితులకు వేరువేరుగా వున్న గ్లాసులలో 'టీ'లు తాగి కడిగి అక్కడపెట్టి వచ్చేవారు. మా అయ్యా! అమ్మలు ఊళ్లోవున్న ఉమ్మడి బావులనుండి, బోరింగులనుండి నేరుగా నీరు తెచ్చేవారు కాదు. అగ్రకులాల వారు దూరంగా వుంచి పోస్తే నీరు లేకుంటే లేదు. అలాంటి పరిస్థితులు మాకు రావద్దని భావించాం. నాగరికత అభివృద్ధి అవుతున్నది... హైటెక్‌సీటికి దగ్గరవున్నాం.. కులవివక్షత తగ్గుతుందని భావించాం. కాని అగ్రకుల దురహంకారులు మానవత్వం మరిచి దళితులను అణిచివేస్తున్నారు." అంటరానితనం పాటిస్తున్నారని సామాజిక సైకిల్‌యాత్ర సాగిన గ్రామాల్లో దళిత యువకులన్న మాటలివి. ఆ మాటలకు నా హృదయం చలించింది. యాత్ర ఎంతకష్టంతో కూడినదైనా ఆ మాటలే మమ్మల్ని ముందుకు నడిపించాయి.

ఏప్రిల్ 2నుంచి 14వరకు రంగారెడ్డిజిల్లా పశ్చిమ ప్రాంతంల్లో సామాజిక సైకిల్‌యాత్ర 13రోజులపాటు 152 గ్రామాల్లో 950 కి.మీటర్లు సాగింది. కె.వి.పి.ఎస్. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.వి.రాఘవులుతోపాటు మరో 10మంది కార్యకర్తల నాయకత్వంలో రోజుకు సంఘీభావంగా మరో 100 సైకిళ్ళపై కార్యకర్తలు యాత్రలో పాల్గొన్నారు. ప్రతిరోజు 50నుడి 72 కి.మీటర్ల దూరం యాత్ర సాగింది.

యాత్ర సాగిన 20 మండలాల్లో సుమారు 120 గ్రామాల్లో దళితులకు దేవాలయ ప్రవేశాలు లేవు. కొన్ని గ్రామాల్లో దేవాలయం మెట్లు ఎక్కినందుకు, దసరా పండుగల్లో జమ్మి చెట్టుఆకు తెంచినందుకు దాడులు జరిగాయి. దాదాపు అన్ని గ్రామాల్లో హోటళ్ళలో రెండుగ్లాసుల పద్ధతి కొనసాగుతున్నది. అగ్రకులాల వారికి ఎదురు చెప్పలేకపోతున్నారు. అత్యధిక గ్రామాల్లో దళితులకు బొందలగడ్డలు, స్మశానాలు లేవు. ఉన్న చోట్ల కూడా ఆక్రమణలకు గురైనాయి. మంచినీళ్ళ బావులలో దళితులను తోడుకోనివ్వక పోవడం, పాఠశాలల్లో దళితుల పిల్లలను వేరుగా చూడటం జరుగుతున్నది. కిరాణా దుకాణాల్లో సరుకులు పై నుండి దోసిట్లో వేయడం, రచ్చబండలపై కూర్చోనివ్వక పోవడం, దూర్భాషలాడడం కూడా అమలులో వుంది. క్షవరం చేయకపోవడం, బట్టలు ఉతకకపోవడం వంటి వివక్షలకు దళితులు గురౌతున్నారు.

ఈ యాత్ర సందర్భంగా దళితులు చైతన్యవంతులై కుల వివక్షతను ప్రతిఘటించారు. అనేక గ్రామాల్లో ప్రత్యక్ష కార్యాచరణకు పూనుకున్నారు. అగ్రకులాల పెత్తందారులు దళితుల చైతన్యాన్ని చూసి సహించలేకపోయారు.

తాండూరు, వికారాబాద్, చేవెళ్ళ తదితర ప్రాంతాలలో దళితులపై పెత్తందారులు దాడులకు దిగారు. దోమ, కుల్కచర్ల, బంట్వారం మండలాల్లో దళితుల చైతన్యాన్ని సహించలేకపోయారు. దోమ మండలం ఐనాపూర్‌లో అనంతయ్య అందరితో సమానంగా తనకు గ్లాసు ఇవ్వాలని హోటల్ యజమానిని కోరగా అందుకు ఆయన నిరాకరించాడు. భౌతికదాడికి పాల్పడ్డాడు. 'మాల మాదిగోళ్లకు ఇక్కడ చాయ్ కూడా పొయ్యం ఇక్కడి నుండి పో' అంటూ బూతులు తిట్టాడు. కుల్కచర్ల మండలం, తిరుమలాపూర్‌లో దళితులు దేవాలయం ప్రవేశం చేసినందుకు అగ్రకుల పెత్తందారులు మండిపడ్డారు. దళితుల వ్యవసాయ పొలాలకు చెరువుల నుండి సాగునీరు పోకుండా అడ్డుకట్ట వేశారు. నానా బూతులు తిట్టారు. దాడులు చేసే ప్రయత్నం చేశారు. బంట్వారం మండలం బార్వాద్‌లో చేతబావిలో నుంచి దళితులు నీళ్ళు తోడినందుకు అగ్రకులాల వారు దారుణ చర్యలకు పాల్పడ్డారు.

సైకిల్‌యాత్ర ప్రతిఘటన చేసి గ్రామందాటి వెళ్ళిన వెంటనే గొడవకు దిగారు. "దళితులు మాతో సమానంగా నీళ్ళు తీసుకుంటారా" అంటూ దౌర్జన్యానికి దిగారు. "మాల మాదిగ ముండాకొడుకులకు ఎంత ధైర్యం వచ్చిందిరా" అంటూ దౌర్జన్యం చేశారు. రెండురోజుల తరువాత ఆ బావిలో విషం కలిపారు. అగ్రకులాల దౌర్జన్యంకు దిగిన చోట తిరిగి కెవిపిఎస్ కార్యకర్తలు ప్రత్యక్షం అయ్యారు. మండలంలోని మొత్తం దళితుల్ని సమీకరించి ఆందోళనలు నిర్వహించారు. యాత్రకు నాయకత్వం వహిస్తున్న రాఘవులు ఈ విషయాన్ని తీవ్రంగా పరిగణించి, జిల్లా కలెక్టర్, ఎస్పీలకు ఫిర్యాదులు చేశారు. అధికారులు కేసులు నమోదుచేసి విచారణ జరిపించారు. ఈ అంశాలన్ని దళిత యువకుల్లో ధైర్యాన్ని పెంచాయి.

సామాజిక సైకిల్‌యాత్రకు వివిధ వర్గాల మద్దతు లభించింది. ముఖ్యంగా మేధావులు తమ నైతిక మద్దతును తెలియజేశారు. ఈ యాత్రలో సంఘీభావంగా పలు పత్రికాల సంపాదకులు, విద్యావేత్తలు, లాయర్లు పాల్గొని సైకిల్ తొక్కారు.

తెలుగుదేశం పోలిట్‌బ్యూరో సభ్యులు దేవేందర్‌గౌడ్, కాంగ్రెస్‌పార్టీ తాటికొండ శాసనసభ్యులు మాణిక్యవరప్రసాదరావు, సిపిఐ(ఎం) పార్టీ శాసనపక్ష నాయకులు నోముల నర్సింహయ్య, శాసనసభ్యులు మస్కు నర్సింహ (ఇబ్రహీంపట్నం)లు పాల్గొన్నారు. యాత్ర విజయవంతం కావాలని కాంక్షించారు.

ఈ యాత్ర రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో సాగించాలని పలువురు సూచించారు. సామాజిక సైకిల్‌యాత్ర కులవివక్షతపై యుద్ధాన్ని ప్రకటించింది. దీన్ని విజయవంతం చేయడం అందరి బాధ్యత.

- పాలడుగు భాస్కర్,
సిఐటియు రాష్ట్ర కార్యదర్శి

వ్యధా భరితం కాఫీ కార్మికుల జీవనం

కాఫీ కార్మికుల నాయకురాలు కొంతమ్మ మాట్లాడుతూ, "విశాఖ ఏజన్సీలోని పాడేరు, చింతపల్లి, అరకు, అనంతగిరి... ఇలా ఐదు డివిజన్లలో పదివేల హెక్టార్లలో కాఫీ తోటలు విస్తరించాయి. పర్మినెంట్ కాఫీ కార్మికులకే బోనస్, ఇఎస్ఐ వంటివి వర్తిస్తాయి. మిగతావాళ్ళకు ఏమీ వర్తించవు. ఐదు వేలమందిలో 350 మందిని మాత్రమే పర్మినెంట్ చేశారు. ప్రస్తుతం సీజన్ కాకపోవటంతో సెంట్రింగ్ వర్కు నడుస్తోంది. ఇక్కడ పర్మినెంట్ అయిన వాళ్ళకు వారంలో నాలుగురోజులు, కానివారికి రెండు రోజులు మాత్రమే పని. ఇక మా జీవితాలు చూడండి...

అర్థరాత్రి దాటింది. విశాఖమన్యం అరకులోయలోని చెట్ల ఆకులమీద పడిన మంచుబిందువులు నీరుగా మారి బొట్టుబొట్టుగా కారి నేలమీద పడుతున్నాయి. చంద్రమ్మ నెత్తిన కప్పుకున్న చెంగు మంచుతో తడిసిముద్దయింది. ఆమెతోపాటు రోడ్డుపక్కన మూటల మీద కూర్చున్న మరో నలుగురు గిరిజన స్త్రీల పరిస్థితీ అంతేఉంది. చలిగాలి ఛళ్ళున చరుస్తున్నా మరో దారిలేక బాధను భరిస్తున్నారు. సాయంత్రం ఆరు గంటలకు రావలసిన లారీ ఇంకా రాలేదు. సేకరించిన కాఫీ గింజలు అక్కడ వదిలేసి పోవటానికి ఎవరికీ మనసొప్పలేదు. ఒకొక్క మూటలో సుమారు 20 కేజీల కాఫీ గింజలున్నాయి. వాస్తవానికి ఆ మూటలను అక్కడ వదిలేసి పోయినా గిరిజనులెవ్వరూ వాటిని తీసుకుపోరు. మహిళ ఎంత కష్టపడితే ఆ మూటలు కొండపై నుండి కిందికి వచ్చాయో అక్కడి వారికి తెలుసు. పరాయివాళ్ల కష్టాన్ని దోచుకోవటం వారికి సుతరామా ఇష్టంలేదు. అయితే మైదానప్రాంత వాసులు చూస్తే వదలరనే భయంతోనే అక్కడ పడిగాపులు కాస్తున్నారు. అర్థరాత్రి ఒకటిన్నరకు లారీ హెడ్‌లైట్లు వెలుగు కనిపించింది. అక్కడి మహిళలు దిగ్గునలేచి నిలబడ్డారు.

లోడింగ్ పూర్తయిన మరుక్షణం మంచు పొరల్ని చీల్చుకుంటూ లారీ కనుమరుగైంది. ఆ చీకట్లో మహిళలు ఆరు కిలోమీటర్లు నడిచి ఇంటికి చేరాలి. మళ్ళీ యధావిధిగా ఉదయం 9 గంటలకు పనికి వెళ్ళాలి. ఈ కష్టాలూ కన్నీళ్లు భరించటం అలవాటు చేసుకున్నారు. కాఫీ గింజలు సేకరించటానికి ప్రతిరోజూ పాతిక కిలోమీటర్ల వరకు కొండలు, గుట్టల్లో తిరగాలి. కాళ్ళకు చెప్పులుం డవు. చలి నుండి శరీరాన్ని కాపాడుకోటానికి సరైన దుస్తులుండవు. కనీసం సేకరించిన కాఫీ గింజలు వేసుకోటానికి దుప్పటి కూడా యాజ మాన్యం ఇవ్వదు. ఇది ఒక్కరి సమస్య కాదు. కాఫీ గింజలు సేకరించే మహిళలందరి సమస్య.

ఇంకా కాఫీగింజలు సేకరించటం ప్రమాదంతో కూడుకున్న పని. నిలువుగా ఉన్న కొండచరియలు ఎక్కి కాఫీ గింజలు సేకరించాలి. సాయంత్రానికి కిందకి దిగటం ప్రారంభిస్తారు. త్వరగా ఇంటికి చేరాలని పరుగులు తీయటానికి వీల్లేదు. ఏ మాత్రం కాలు జారినా లోయలో పడిపోవటమే. అందుకే ఆలస్యమైనా నిదానంగానే దిగివస్తారు.

కాఫీ తోటల్లో నెలకు పది రోజులకు మించి పనిదొరకదు. వేరే ఏదైనా పని చేసుకుని పొట్ట పోసుకుందామంటే యాజమన్యం ఊరుకోదు. ఇంకో చోట పనిచేస్తున్నారా? అని కాఫీ కాలనీలోని క్వార్టర్స్ ఖాళీ చేయమంటారు. ఇక ఆ క్వార్టర్సు చూస్తే చాలా అధ్వాన్నంగా ఉంటాయి. అవి పేరుకు మాత్రమే ఇళ్ళు. ఇంట్లో ఉండే సూర్యచంద్రులను దర్శనం చేసుకోవచ్చు. ఈ క్వార్టర్స్ ఎప్పుడు కూలతాయో తెలీదు. తాగునీరు సక్రమంగా అందదు. గత్యంతరం లేని పరిస్థితిలో ఇక్కడే ఉంటున్నారు

నవంబర్ నుండి ఏప్రిల్ వరకు కాఫీ పిక్కలు సేకరించే సీజన్. విశాఖ ఏజెన్సీ ప్రాంతంలోని చింతపల్లి, జికె వీధి, పాడేరు, అనంతగిరి. అరుకులోయ, జి మాడుగుల, పెదబయలు, మండలాల్లో ఎపిఎఫ్‌డిసి కాఫీ ఎస్టేట్లున్నాయి. ఆయా ప్రాంతాలలోని కాఫీ తోటల్లో పనిచేసే మహిళలందరి పరిస్థితి ఇదే విధంగా ఉంది. గతంలో కాఫీ బోర్డు ద్వారా కాఫీ గింజల మార్కెటింగ్ జరిగేది. అప్పట్లో గిరిజనులకు మంచి ధర లభించేది. 1996 నుండి కాఫీ బోర్డు కొనుగోలు ఆపేసింది. దీంతో ప్రైవేటు వ్యాపారులకు అవకాశం దొరికింది. అడుగడుగునా కాఫీ గింజలు సేకరించే మహిళలను దోపిడీ చేస్తున్నారు. ఎవరైనా ఎదురు తిరిగితే దౌర్జన్యానికిదిగి వేధింపులకు గురిచేస్తున్నారు. సిఐటియు విస్తరించటంతో ఈ మధ్య దౌర్జన్యం కొంతమేరకు తగ్గింది.

గతంలో రోజు మొత్తం పనిచేసినా పూట కూలి మాత్రమే ఇచ్చేవారు. అందుకే కాఫీ గింజలు సేకరించే పనిలో మహిళలు పీస్ రేటుపై పనిచేస్తున్నారు. అంటే సేకరించిన కాఫీ పిక్కలను కేజీ లెక్కన కాటాపెట్టి కూలి ఇస్తారు. చలి, వర్షం నుండి శరీరాన్ని కాపాడుకోటానికి గ్లౌజులు, బూట్లు, రెయిన్‌కోట్లు... వంటి రక్షణ పరికరాలు యాజమాన్యం ఇవ్వదు. గింజలు సేకరించేందుకు దుప్పటి కూడా ఒక సీజన్‌కు మాత్రమే వస్తుంది. మరుసటి ఏడాదికి కొత్తది కొనుక్కోవాలి. వైద్యసదుపాయం ఉండదు. ఎక్కువమంది శ్వాసకోశ వ్యాధులతో బాధపడుతున్నారు. కనీసం వైద్య సౌకర్యం కల్పించినా రోగాల బారి నుండి బయటపడతాం అంటున్నా యాజమాన్యం పట్టించుకోవట్లేదు.

– అమృత



మేడే సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేస్తున్న సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వీరయ్య

మేడే వేడుకలు



హైదరాబాద్‌నగరంలో ర్యాలీ

మేడే సందర్భంగా భద్రాచలంలో ర్యాలీ



వరంగల్‌జిల్లా వర్ధన్నపేటలో పతాకాన్ని ఆవిష్కరిస్తున్న సిఐటియు జిల్లా కార్యదర్శి గద్దం రమేష్, వివిధ రంగాల కార్మికులు

మేడే శుభాకాంక్షలతో...

EAST INDIA COMMERCIAL CO.LTD.,

G.N.T. ROAD, ELURU - 534 002 (A.P.) INDIA

Leading Manufacturers of high quality jute products comprising traditional, custom made and diversified products in their two most modern jute units, located at Eluru in A.P., namely -

KRISHNA HESSIANS
&
SRI KRISHNA JUTE MILLS

Product range covers Shuttle / Shuttleless weaves, fine yarns & twines more specifically

- Traditional jute bags in all sizes and constructions including A.Twills, B.Twills, D.W. Flours etc.
- Food grade bags as per specifications in size & construction
- Hessian and Fine Hessians in any quality, width & construction
- Tarpaulins
- Scrims
- Lenos & Mock-Lenos
- Webbings
- Fine Yarns & Twines
- Bleached, dyed, finished and laminated jute fabrics

Telephones : +91 8812-226904/227256/226909, Fax : +91 8812 237378/237370
e-mail : elr_eiccltd@sancharnet.in / eicc@eiccltd.com

ఆసియా అభివృద్ధి బ్యాంకు గవర్నర్ల సమావేశాల ప్రారంభ దినం మే 3న హైదరాబాదు నగరంలో కార్మిక నిరసన ప్రదర్శన ఉత్తేజకరంగా జరిగింది. ప్రదర్శనలో 'ఎడిబి గో బ్యాక్' నినాదాలు మిన్నుముట్టాయి. ఎడిబి ప్రతిపాదించే నీటి ప్రైవేటీకరణ, రవాణా ప్రైవేటీకరణ, ప్రజాసేవల ప్రైవేటీకరణలపైన, ప్రాజెక్టు నిర్వాసితుల సమస్యలపైన బ్యానర్లు, పోస్టర్లు, ప్ల కార్డులతో ప్రదర్శకులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఎడిబి విధానాలను నిరసిస్తూ ప్రదర్శకులు పెద్దయెత్తున నినాదాలు చేశారు.



ఎడిబిపై కార్మిక నిరసన

ప్రదర్శన అగ్రభాగంలో కేంద్ర కార్మిక సంఘాల సిఐటియు, ఎఐటియుసి, హెచ్ఎంఎస్ రాష్ట్ర నాయకులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగసంఘాల, బ్యాంకు, ఇన్సూరెన్సు, టెలికం, పోస్టల్ ఉద్యోగ సంఘాల, ఉపాధ్యాయ, యువజన (డివైఎఫ్ఐ), విద్యార్థి (ఎస్ఎఫ్ఐ) సంఘాల రాష్ట్ర నాయకులు ప్రదర్శనలో పాల్గొన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయ కార్మికులు పెద్ద సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొన్నారు. గణనీయమైన సంఖ్యలో మహిళా ఉద్యోగులు పాల్గొనడం విశేషం.

ప్రదర్శనలో 20 అడుగుల ఎత్తున 'ఎడిబి భూతం బొమ్మ', 20 అడుగుల ఎడిబి 'అనకొండ రూపం' నగర ప్రజలను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఎడిబి గో బ్యాక్ నినాదాలతో రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగుల ఫెడరేషన్ గొడుగుల ప్రదర్శన ప్రత్యేకాకర్షణగా నిలిచింది. మధ్యాహ్నం 11.30 ని॥లకు సుందరయ్య విజ్ఞాన కేంద్రం వద్ద ప్రారంభమైన ప్రదర్శన మండుటెండలో ఇందిరాపార్కు వద్ద సభ వేదికను చేరుకొంది.

ఈ సభకు సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు ఆర్.సుధాభాస్కర్, ఎఐటియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.బోస్, హెచ్ఎంఎస్ నాయకులు విపిఆర్ పిళ్లై, కేంద్ర ప్రభుత్వోద్యోగుల కాన్ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు టి.సత్యనారాయణ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల జెఎసి కార్యదర్శి ఎమ్.జె.రెడ్డి అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. కేంద్ర ప్రభుత్వోద్యోగ, కార్మిక కాన్ఫెడరేషన్ కార్యదర్శి నాగేశ్వరరావు, సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.వీరయ్య, ఎఐటియుసి నాయకులు టి.నరసింహన్, హెచ్ఎంఎస్ నాయకులు నాయని నర్సింహారెడ్డి ప్రసంగించారు.

ఎన్డిఎ, టిడిపి ప్రభుత్వాలు ప్రపంచబ్యాంకు షరతులకు లోబడి సంస్కరణ విధానాలననుసరించి ప్రజాగ్రహాన్ని చవి చూశాయి. తిరిగి ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎడిబి విధించే షరతులకు తలవంచుతున్నది. ఎడిబి సమావేశాల నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం



25కోట్ల ప్రజాధనాన్ని వృధా చేస్తోందన్నారు. వివిధ ఆసియా దేశాల్లో, గుజరాత్, రాజస్తాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఢిల్లీ రాష్ట్రాల్లో అనుభవాలను గమనించక, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం గర్హనీయమన్నారు. గత అనుభవాలను మరిచిపోయి ప్రజలను మాయజేయడం సాధ్యం కాదని వక్తలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. భవిష్యత్తులో మరిన్ని పోరాటాలకు కార్మికులు, ప్రజలు సంసిద్ధమౌతున్నారని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సభానంతరం ఎడిబి భూతాన్ని, అనకొండను తగులబెట్టి నిరసన తెలియజేశారు.

✳





పెత్తనం

'వీడిపోను లైంగిక వేధింపులకి గురి చేస్తున్న జిల్లా వున్నతాధికారి' హెడ్డింగ్ సత్యరాజు ఫోటో... కింద మాటర్... అది జీర్ణించుకోవడం నా వల్ల కావడం లేదు...

వరండాలోంచి లేచి లోపలికి వచ్చాను...

అపుడే అతను నిద్రలేచాడు. నన్ను చూసి నిర్మలంగా నవ్వాడు.

నేనేం మాట్లాడలేదు.

"ఏమైంది?..." అడిగాడు.

పేపర్ చూపించాను. హెడ్డింగ్ చూడగానే నొసలు ముడివేశాడు. మాటర్ అంతా చదివాక 'మాటువేసిన పెద్దపులి తనమీదే దాడి జరిగినపుడు ఎంత అసహనంగా వుంటుందో' అలా కనిపించాడు.

నా గుండె గుభేల్ మంది. మరిందాకటి నవ్వు?... నా మీది ప్రేమతోనా?... మరి ఈ భావం... ఈ అసహనం...

నేను బెడ్‌రూంలోకి నడిచి మంచం అంచున బొమ్మలా కూర్చున్నాను. పెళ్ళయి రెండేళ్ళయినా కాలేదు... తన సంసారంలోకి ఓ సమస్య పెను సవాలై ప్రవేశిస్తుందని వూహించలేదు.

అసలు ఎలాంటి ప్రేమికుడు సత్యరాజు!!!....

హాల్లో పచార్లు చేస్తూ సెల్‌ఫోన్లో మాట్లాడుతున్నాడు సత్యరాజు. భగభగమండుతున్న అగ్నిగుండంలా వున్నాడు.

అదుగో! ఫోన్ ఆఫ్ చేసి బెడ్‌రూం వైపు వస్తున్నాడు... ఇపుడతని మొహం... అంతలోనే నిర్మలంగా... ఇదంతా ప్రేమా?... ముసుగా?... అవసరమా?.... ఏంటా కారణం?...

"సరోజా!... నేను ఆఫీసుకి వెళ్ళొస్తాను..." చాలా మామూలుగా చెప్పాడు...

"అసలు సమస్య ఏంటి?..." శాంతంగానే అడిగాను.

"ఆ విషయం నీకు అనవసరం సరోజా... నువ్విందులో తలదూర్చకు..." మెల్లగానే అయినా స్థిరంగా అన్నాడు.

"ఇది నా వ్యక్తిగత జీవితాన్ని ప్రభావితం చేస్తోంది కదా! నాకెలా అనవసరం?..."

"నువ్వు ఆడదానివి. నీకు ఈ రాజకీయాలేమీ తెలీవు. నేను చెప్పినా నీకర్థంకాదు. యిలాంటివి ఎలా టాకిల్ చెయ్యాలో నాకు బాగా తెలుసు. నువ్వు కల్పించుకోకు..." చెప్పి బయటికి నడిచాడు.

నివ్వెరపోయి చూశాను... ఇది నాకు కొత్తయితే కదా!

-0-

ఎక్కడ అంటరానివాళ్లని ఊరి చివరకు గెంటారో వాళ్ళ మధ్యే జీవిస్తూ వాళ్ళని అక్కున చేర్చుకున్న జిల్లా ఉన్నతాధికారి సత్యరాజు... ఆ సత్యరాజూ... ఈ సత్యరాజూ ఒకరేనా???...

వూహూ... ముమ్మాటికి కాదు...

'నువ్వు ఆడదానివి... నీకు రాజకీయాలు తెలీవన్న సత్యరాజు ఈ మధ్యే అపుడపుడూ తొంగి చూస్తున్నాడు... తన చిన్నప్పటి నుంచీ అతను తనకి తెలుసు... అపుడెపుడూ యిలా లేడు... కానీ... ఈ మధ్యే...కొత్తగా...

అతను ఒక్కో మెట్టు ఎక్కుతున్నకొద్దీ మరోవైపు దిగుతున్నట్లు కన్పిస్తోంది... తన భావాలని సంకుచితం చేసుకుంటున్నాడా?... దిగులుగా వుండటంతో ఆ రోజంతా పరధ్యానంగానే గడిచింది.

-0-

తెల్లారింది...

"నేనేం తప్పు చేశానని?..." సూటిగా అడిగాను. అతని మొహం కళ తప్పింది.

"నీ యిష్టం...." విసురుగా చెప్పి వెళ్ళిపోయాడు.

తను యింకో కోణంలో కూడా ఆలోచించాలి. సత్యరాజు ఒకమ్మాయిని వేధింపులకి గురిచేశాడా? ఆ అమ్మాయి పరిస్థితి ఏంటి? అసలు ఈ ఆరోపణలు నిజమేనా? యిందులో రాజకీయం వుందా? తను ఆడది కాబట్టి తనకి రాజకీయం తెలీదని సత్యరాజు అన్నాడు. మరి ఆమె... హేమలత... తను కూడా ఆడదేగా! ఆమెకి మాత్రం రాజకీయం ఏం తెలుసు?

సత్యరాజూ తనూ యిద్దరం... హేమలత వాళ్ళింట్లో పనిచేసిన వాళ్ళే!... అప్పటి కష్టాల్ని మర్చిపోలేక యిలా చేస్తున్నాడా?...

అతను మనసు విప్పక పోవడంతో ఊహలు రకరకాల దారులు వెతుక్కుంటున్నాయి.

-0-

పేపర్లో ఆరోపణలు వచ్చిన నాలుగోరోజు రాత్రి పదింటికి అతను యింటికి రాగానే మళ్ళీ అడిగాను.

"అవన్నీ నిజమేనా?..."

దవడలు బిగించి కోపాన్ని ఆపుకుంటున్నాడు...

"నిజమేనా? చెప్పు..."

"........................."

దగ్గరగా వెళ్ళి చెయ్యి పట్టుకుంటే, అతను నా చేతిని విసరికొట్టాడు....

"నిజమే!... నువ్వు మరీ ఎక్కువ ఫీలవకు... వందల ఏళ్ళనుంచీ మనం పడ్డ బాధల ముందు యిదో లెక్కకాదు. వాళ్ళకీ తెలియాలి. వాళ్ళు తెలుసుకోలేకపోతే తెలియజెప్పాలి. అదే చేశాను. చాలా... ఇక వెళ్ళి పడుకో!..." బెడ్‌రూం వైపు చేయి చూపించి చెప్పాడు.

మతిపోయిన దానిలా చూస్తుండిపోయాను... మాట్లాడిన ఒక్కో మాటా... ఆ నిర్భయత్వం నన్ను నిర్ఘాంతపరిచాయి....

శతాబ్దాల వేదన రోదనలను అతను అపసవ్యంగా తన భుజాల మీదకి ఎత్తుకుంటున్నాడా?... అప్పటి పగలకి ఇప్పుడు ప్రతీకారాన్ని చెల్లించాలనుకుంటున్నాడా? ఈ క్రమంలో అతను తనకో అనుబంధం వుందనీ ఆ హృదయాన్ని గాయపరచకూడదన్న సంగతి విస్మరించాడు. తను అతని భార్య... ఏం చేసిన పడుండే స్త్రీ...అంతే!

అక్కడ వేధింపులకి గురయిందీ...

ఇక్కడ మనిషిగా విస్మరించబడిందీ... స్త్రీయే!

ఎవరు కోపాలు తెచ్చుకున్నా... ఎవరు కోపాలు తీర్చుకున్నా... అందుకు సమిధలయ్యేది స్త్రీలే. తనూ, హేమలతా... యింకొకరూ, మరింకొకరూ... రాత్రంతా కలతనిద్ర... తెల్లారి అతనెళ్ళిపోయాక తాపీగా పనులన్నీ చేసుకుంటూ ఆలోచించాను. స్పష్టమయిన కారణం బోధపడకపోయినా హేమలతని కలుసుకోవాలన్నది ఆ ఆలోచనల మొదలా చివరా నిలిచిన అంశం.

-0-

వీధి గుమ్మం గుండా లోపలికి నడిచాను.

ముందుగా నన్ను చూసింది హేమలత వాళ్ళమ్మ.

సత్యరాజు అనుచితంగా ప్రవర్తించాడని భావించినందుకో, మరెందుకో చాలా ముభావంగా ఉంది.

“ఏవమ్మా! నీ మొగుడు చేస్తున్న పని బావుందా?... మేం బతికి చెడి మాపిల్లని ఉద్యోగానికి పంపిస్తున్నాం తప్ప మీలా చెడి బతికిన రకాలం కాదు. మేవంతా అండగా నిలబడ్డాం కాబట్టి ధైర్యంగా నలుగురికీ చెప్పుకోగలిగింది...” హేమలత వాళ్ళమ్మ గట్టిగా అంది. వెంటనే హేమలత అందుకుంది.

“అతనూ, నువ్వూ చిన్నప్పుడు మా యింట్లో పని చేసి వుండొచ్చు. అపుడెపుడూ మిమ్మల్ని అవమానించలేదు. పైపెచ్చు నా బట్టలు కొత్తదనం పోకముందే నీకు కట్టుకోమని యిచ్చేదాన్ని. క్లాసులో ఎవరూ నీ పక్కన కూర్చోకపోతే నేను కూర్చునేదాన్ని. నువ్వు నన్ను అంటుకున్నా నేనెపుడూ మైల పడ్డానని భావించలేదు... ఇంత ‘ఉదారంగా’ నేనుంటే నాకే ఎసరు పెట్టాడు సత్యరాజు.

రాత్రి పదింటికి చెకింగులనీ ఆ ఆఫీసుకీ, ఈ ఆఫీసుకీ ఫైళ్ళు తెమ్మంటాడు. పదే పదే అతని ఆఫీసుకి రప్పించుకుంటాడు. నేనన్నిసార్లు వచ్చి పోతుంటే రకరకాల కథలు ప్రచారమవుతున్నాయి. ఎదిరిస్తే మెమో యిస్తానని బెదిరిస్తున్నాడు. చాలా చిత్రవధ అనుభవించాను. అసలు నేనెందుకు యిదంతా భరించాలి?. అతనికి ఎన్నోసార్లు చెప్పినా మారక పోవడంతోనే ఈ చర్య చేపట్టాల్సి వచ్చింది. యిదంతా చూస్తుంటే అన్పిస్తోంది. ఎక్కడ వుంచాల్సిన వాళ్ళని అక్కడ వుంచకపోవడం మూలంగానే యిదంతా అని ....” చివరి మాటలు అక్కసుగా అంది హేమలత.

ఛెళ్ళున తగిలాయవి...

వాళ్ళు సత్యరాజుని చాలాసేపు తిట్టారు. చాలా సత్యాలు అవగతమయ్యాక తిరుగుమొహం పట్టాను.

“ఆ!... సరోజా!....” హేమలత పిలిచింది.... వెనక్కి తిరిగాను. “మీది ప్రేమవివాహం అనుకుంటాను...” అర్ధోక్తిలో ఆపింది.

“నేను వెళ్తున్న తోవలో కొన్ని గతుకులున్నాయి హేమా!... కానీ తోవంతా అలా లేదు. నేను నడవడమూ మానను...” స్థిరంగా చెప్పి నడిచాను.

-0-

నేను యింటికి వచ్చిన అరగంటకే సత్యరాజు నుంచి ఫోను. ‘యింటికి వస్తున్నాను. యింట్లో వుండమని’ చెప్పాడు.

అంత తొందరగా విషయం అతనికి చేరిపోవడం ఆశ్చర్యం అన్పించింది. జీపు దిగి వుద్రేకంగా వస్తున్నాడతను. నేను హాల్లో అలాగే కూర్చున్నాను. వచ్చి... నా ఎదురుగా నిలబడ్డాడు.

అతని కళ్ళు ఎర్రబడి నమ్మకద్రోహిని చూసినట్లు ఉన్నాయి.

“అసలు నిన్నిందులో కల్పించుకోవద్దని చెప్పాగా?...”

“ఎలా?... ఎలా వుండాలి?... నాతో మాట్లాడే ప్రతిఒక్కరూ నేను నిన్ను ఆకట్టుకోకపోవడం మూలంగానే యిదంతా జరిగిందని అంటుంటే మన అనుబంధం యిలాంటిది కాదని చెప్పలేక... ఇలా ఎందుకు జరుగుతుందో తెలీక, నలిగిపో...” నా మాటలు పూర్తి కాకుండానే,

“అట్లా అనొద్దు...” అతని గొంతు గద్గదికంగా మారింది. మళ్ళీ అతనే “పదిహేనేళ్ళ తెలిసీ తెలియని వయసులో హేమలతని పొరపాటున బస్‌లో తాకానని చెప్పి వూళ్ళో రైతులందరూ నన్ను పొలాల్లోకి లాక్కెళ్ళి చావబాదుతుంటే ప్రాణాలు కాపాడుకోవడం కోసం చేలగట్లకి అడ్డంబడి పరుగులు తీశాను. వెంటాడి మరీ కొట్టారు. తలకి అడ్డు పెట్టుకున్న చేతులవేళ్ళు విరిగిపోయాయి.” అతను తన కుడిచేతిని చూసుకున్నాడు... చిటికెనవేలు వంకర తిరిగిపోయి ఉంది.

“వంటి నిండా, మనసునిండా ఆ గాయాల ఆనవాళ్ళను మోస్తూ ఏం జరగనట్లు ఎలా వుండను?” ఆవేశంగా అంటున్నాడు.

-0-

ఒకపుడు వాళ్ళు వాళ్ళ ఆయుధాన్ని ప్రయోగిస్తే...

ఇపుడు సత్యరాజు తనకి వున్న ఆయుధాన్ని ప్రయోగించాలనుకుంటున్నాడు.

అదే... అధికారం... పెత్తనం...

ఇకిపుడు వాళ్ళకీ తనకీ ఏంటి తేడా! కులపెత్తనమయినా, అధికార పెత్తనమయినా రెండూ దొడ్డిదోవలేగా!...

“అసలు పెత్తనం ఎంత భయంకరమైనదో అందరికంటే మనకి బాగా తెలుసు. ఎందుకంటే పెత్తనం కింద నలిగిపోయిన వాళ్ళం. కానీ నువ్వూ దానికి లొంగిపోయావు. నీ చేతికి పెత్తనం రాగానే నీ విశ్వరూపం చూపిస్తున్నావు. పెత్తనం మీది మోజుని వదులుకోవడం ఎంత కష్టమో నిన్ను చూస్తేనే బాగా తెలుస్తోంది...” వూపిరి తీసుకోడానికి ఆగాను.

దళితులనీ, పీడితులనీ నువ్వు సభలకీ, సమావేశాలకీ వెళ్ళినపుడు అక్కడ మగాళ్ళెక్కువ. స్త్రీలు తక్కువ వుండటంలోని మూలాలు ఆలోచించలేదు.

నువ్వు పీడితుల గురించి ఆలోచించావు. నిజమే!... కానీ నీ దృష్టిలో మనిషి అంటే మగాడు. అంతే తప్ప, ఈ సృష్టిలో జంతువు కన్నా హీనమయిన బతుకు ఎవరిదో గుర్తించలేకపోయావు.

ఇక నేను, నాలాంటి వాళ్ళం... యింట్లో మీ పెత్తనాలతో, బయట కులం పెత్తనాలతో తల్లడిల్లిపోతున్నాం...”

సత్యరాజు విభ్రాంతిగా నన్ను చూస్తున్నాడు. అంతేకాదు, అతనిలో గడ్డకట్టినదేదో కరుగుతున్న భావం కన్పిస్తోంది.

“ఎవరో చేసిన గాయాలకి యింకెవరినో లక్ష్యంగా చేసుకుని వేధించిన సత్యరాజుకిపుడు రాజకీయం బాగా తెలుసుకాబట్టి ఈ ఆరోపణల నుంచి బయటపడిపోవచ్చు.

కానీ మనిద్దరం ప్రేమికులం... జీవితాంతం కలిసి నడవాల్సిన సహచరులం... మన మధ్య పెత్తనాల సమస్య రావడం బాధాకరం. నేనెలా రాజీపడాలి? భర్త ఏం చేసినా నోరు మూసుకునే సరోజ, వ్యక్తిత్వంలేని సరోజ, హృదయంలేని సరోజ, వట్టి శరీరం మాత్రమే కలిగిన సరోజ... నీకు చాలా?...”

సత్యరాజు భరించలేనట్లు చూసి నా ఒళ్ళో తలదాచుకున్నాడు.

“చాలా తప్పు చేశాను...” అస్పష్టంగా అన్నాడు.

“తెలుస్తోందా?...” ఆత్మీయంగా అన్నాను.

“వూ!... అర్థం చేసుకుంటాను. యింకొంచెం అవగాహనతో వుంటా ను...” తల్లి ముందు తప్పు ఒప్పుకున్న పిల్లాడిలా వున్నాడు సత్యరాజు.

– మల్లీశ్వరి

❑ పాలసీ

అందరికీ హక్కులు కావాలి! మరి పిల్లలకో?



అవును, అందరికీ కావాలి హక్కులు! మరి పిల్లలకి? మన పాలకుల లెక్కల్లోకి పిల్లలురారు. వారికి ఓటు లేదుగా మరి. ఓట్లు కొని వాగ్దానాలు చేసి గెలవడానికి! దురదృష్టవశాత్తు చాలా ఉద్యమాలకి/ సంఘాలకి అప్పుడప్పుడు మాత్రమే గుర్తుకొస్తుంటాయి పిల్లల హక్కులు.

మనం కూడా ఒకప్పుడు పిల్లలమే. బాల్యంలో మనం ఆడిన ఆటలు, పాటలు, అనుభవించిన కష్టాలు, సుఖాలు అన్నీ జ్ఞాపకం తెచ్చుకుంటే... అమ్మా ఏమన్నా (తింటానికి) పెట్టవ్ అని అడిగితే, పెట్టలేని ఆ తల్లి వీపుమీద ఒక్కటిచ్చుకొన్నప్పుడు, నువ్వేడిస్తే "ఏడవకు బాబు" అని అనడానికైనా ఎవరు లేనప్పుడు, నిన్ను ఏ పక్కింట్లోనో ఒదిలేస్తే, సాయంత్రం దాక అమ్మ రాలేదని నువ్వు బాధపడ్డప్పుడు- ఏమనుకున్నావో!

ఇటువంటివన్నీ కోట్లాది పిల్లల అనుభవాలు. ఈ దేశంలోని పిల్లల్లో నూటికి 47మందికి పోషకాహారం లేదు. ఆహారం పెట్టవలసిన అమ్మలలో నూటికి 80 మందికి ఒంట్లో రక్తం లేదు. చేతిలో పైసల్లేవు. నూటికి 49మంది పెద్దవాళ్ళకి శక్తిలేదు. ఎత్తుకు తగ్గబరువు లేదు. మరి పిల్లలకేం పెడతారు?

పిల్లల ఎదుగుదలలో మొదటి ఆరేళ్ళ కాలం ఎంతో విలువైంది. ఈ కాలంలో 40శాతం శారీరకంగా, 80శాతం మానసికంగా ఎదుగుతారు. తిండే లేని పిల్లలు ఎలా ఎదుగుతారు?

ఈ కారణంగా పసితనంలో అనారోగ్యం పాలవుతున్నారు. ఈ అనారోగ్యం, పోషకాహారం లోపం జీవితాంతం ఉంటోంది. శిశు మరణాలు కూడా హెచ్చుగానే ఉంటున్నాయి. కనుక పిల్లల హక్కులు దేశ భవిష్యత్తుకు, మానవ వనరుల అభివృద్ధికి అత్యంత కీలకమయిన అంశం.

మన దేశంలో ఇంతో అంతో ఆరేళ్ళలోపు పిల్లలను ఆదుకుంటున్న ఏకైక సంస్థ ఐసిడిఎస్ (సమగ్ర శిశు అభివృద్ధి పథకం). 1975లో ప్రయోగాత్మకంగా కేంద్ర ప్రభుత్వం 33 ప్రాజెక్టులతో ప్రారంభించి ప్రస్తుతం అన్ని ప్రాంతాలకి విస్తరించింది. 2006 ఏప్రిల్ నాటికి 6వేలకు పైగా ప్రాజెక్టుల్లో సుమారు 10లక్షల అంగన్‌వాడీ కేంద్రాల్లో 5కోట్లకు పైగా పిల్లలకు కొన్ని సదుపాయాలు కల్పిస్తోంది. పోషకాహారం, వ్యాధి నిరోధక కార్యక్రమం, ఆరోగ్య సంరక్షణ, బడిలో చేరడానికి ముందు ఆటపాటలతో కూడిన విద్య వంటి సేవలు పేద పిల్లలకు అందుతున్నాయి. అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ, యూనిసెఫ్ వంటి సంస్థలు కూడా మన దేశంలో ప్రవేశపెట్టిన అన్ని పథకాలోకెల్లా ఐసిడిఎస్ పథకం విజయవంత మయిందని చెప్తున్నాయి. **అందులో ప్రధానపాత్ర పోషించింది అంగన్‌వాడీ ఉద్యోగులే.**

అందుకే ఐసిడిఎస్ సార్వజనీనం చెయ్యాలని అనేకమంది కోరుతున్నారు. సుప్రీంకోర్టు కూడా 2001 నవంబరు నాటికే ప్రతి నివాసప్రాంతంలో ఒక అంగన్‌వాడీ కేంద్రం తెరవాలని ఆదేశించింది. ప్రస్తుతం ప్రతి వెయ్యి జనాభాకి ఒక కేంద్రం తెరవాలని నిబంధన. అలాగే ప్రతి గిరిజన తండా/ గూడెంలో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలి.

యుపిఎ ప్రభుత్వం కనీస ఉమ్మడి ప్రణాళికలో ఐసిడిఎస్‌ను యూనివర్సిలైజ్ చేయాలని చెప్పింది. కాని ప్రభుత్వ చర్యలు గడప దాటడం లేదు. పైన చెప్పిన విధంగా ప్రస్తుతం అనగా 2006 ఏప్రిల్ నాటికి కేవలం 5 కోట్లకుపైగా పిల్లలకి మాత్రమే అంగన్‌వాడీ కేంద్రాలు అందుబాటులో ఉంటాయి. మొత్తం దేశంలో 16కోట్ల మంది పిల్లలున్నారు. బడ్జెట్టు కేటాయింపులు పెంచకుండా కేంద్రాలు పెంచడం జరగదు. ప్రస్తుతం 2005-2006లో 3వేల కోట్లు కేటాయిస్తే ఈసారి 4,700 కోట్లు చేశారు. అయితే జయతిఘోష్ అంచనా ప్రకారం 16,000 కోట్లు అవసరం.

పిల్లల గురించి ఆలోచించేటప్పుడు వారి తల్లుల గురించి కూడా ఆలోచించాలి. దేశంలో మెజారిటీ తల్లులకు ఏరోజుకారోజు కష్టం చేస్తే తప్ప రోజు గడవదు. కనుక తల్లుల పనిని దృష్టిలో పెట్టుకొని అంగన్‌వాడీ కేంద్రాల పనిగంటలు పెంచాలని, వాటిని శిశు సంరక్షణాలయాలుగా మార్చాలని, సెంటరుకి ఇద్దరేసి అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లను నియమించాలని, ఐసిడిఎస్‌ను ఒక ప్రాజెక్టుగా కాకుండా ప్రస్తుతం ప్రాథమిక విద్య, ప్రాథమిక ఆరోగ్యశాఖ నడుస్తున్నట్లుగానే, మానవవనరుల అభివృద్ధి శాఖలో ఒక భాగంగా నడపాలని అంగన్‌వాడీ వర్కర్స్ & హెల్పర్స్ ఫెడరేషన్ కోరుతోంది. ఈ డిమాండు మీదే ఏప్రిల్ 18న దేశవ్యాపితంగా అన్ని రాష్ట్ర రాజధానుల్లో వేలాదిమంది అంగన్‌వాడీ ఉద్యోగుల ప్రదర్శనలు జరిగాయి.

డబ్బెక్కడిది? అనే ధర్మ సందేహం వెలిబుచ్చుతోంది ప్రభుత్వం. అందుకే జయతీఘోష్ మనసుంటే మార్గముంటుదన్నారు. ప్రతి ఏటా లక్షకోట్ల రూపాయలు నల్లడబ్బు పుట్టుకొస్తోంది. కార్పొరేట్ సంస్థల, కోటీశ్వరుల పన్ను బకాయిలు సక్రమంగా వసూలు చేస్తే పిల్లలకింత తిండి పెట్టడం, టీకాలు వేయించడం కష్టం కాదు. సంవత్సరానికి 16వేలకోట్లు ఐసిడిఎస్‌కు ఖర్చుపెడితే ప్రతి నివాసప్రాంతంలో అంగన్‌వాడీకేంద్రం పెట్టడంతోపాటు వర్కర్లను, హెల్పర్స్‌ని 3వ తరగతి, 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తించవచ్చని ఆమె అంటున్నారు. ఐసిడిఎస్‌ను ప్రభుత్వశాఖగా గుర్తించాలన్న పోరాటంలో అందరం భాగస్వాములమవుదాం! బాలల హక్కుల కోసం మనం కూడా చేయి కలుపుదాం.

- ఎస్.పుణ్యవతి,
సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షురాలు

మే డే శుభాకాంక్షలతో...

అభివృద్ధిపథంలో

సత్తెనపల్లి మున్సిపాలిటి

గుంటూరు జిల్లా



శ్రీ యర్రం వెంకటేశ్వరరెడ్డి

సత్తెనపల్లి శాసనసభ్యులు

గంటా సరస్వతి రోశయ్య

చైర్ పర్సన్



అబ్దుల్ జానీ

వైస్ ఛైర్మన్

జి. సన్యాసిరావు

కమిషనర్, సత్తెనపల్లి మున్సిపాలిటీ

❑ సర్వే

బహుముఖ దోపిడిలో బీడీ కార్మికులు



ఎ.పి.బీడీ & సిగార్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో ఇటీవల వరంగల్‌జిల్లాలో సుమారు 4వేల మంది బీడీ కార్మికులలో సర్వే నిర్వహించాము. వరంగల్ నగరం దాని పరిసర మండలాలు, చేర్యాల డివిజన్‌లోని బచ్చన్నపేట, మద్దూరు, నర్మెట్ట మండలాల్లో ఈ సర్వే నిర్వహించాము. జిల్లాలో సుమారు 70వేల మంది బీడీ కార్మికులలో వరంగల్ నగరం లోనే 85వేల మంది వుంటారు. వీరిలో 95శాతం మహిళలే. 25 మండలాల్లో (జిల్లాలో సగం) ఈరంగం విస్తరించి వుంది.

జిల్లాలో డైమండ్, కోహినూరు, చక్కర, షమా, దేశాయ్, ఠాకూర్, తాజ్, మున్సిబాయి, భాషాలాంటి పెద్ద కంపెనీలూ, లోకల్ మేడ్ కంపెనీలు కూడా వున్నాయి. మా సర్వేలో గమనించిన దోపిడి పీడన పద్ధతులు:

1. టేకేదార్ (కమీషన్ ఏజెంట్) కంపెనీ నుండి ఆకు, పొగాకు తదితర మెటీరియల్ తాను నడిపే టేకేదార్ (కమీషన్ దారుడు నడిపే కార్ఖానా) వద్దకు తీసుకొస్తారు. కమీషన్ ఏజెంటు ప్రతి వెయ్యి పెద్దబీడీలకు 900 గ్రాముల ఆకు, 250గ్రాముల పొగాకు తదితర మెటీరియల్ తెస్తారు. చిన్న బీడీకి 600 గ్రాముల ఆకు, 200 గ్రాముల పొగాకును తెస్తారు. కాని బీడీ కార్మికులకు పెద్ద బీడీ తయారీకి 100గ్రామల ఆకు, 225 గ్రాముల పొగాకు చొప్పున, చిన్న బీడీకి 550 గ్రాముల చొప్పున ఆకు, 200 గ్రాముల పొగాకు కమీషన్ ఏజెంటు వేస్తున్నారు. అంటే కమీషన్ ఏజెంటు ఆకు, పొగాకు ఇతర మెటీరియల్ కంపెనీ నుండి తాను తెచ్చే పద్ధతిలో బీడి కార్మికులకు వేయక తక్కువ మెటీరియల్ ఇస్తూ (కాంటాకొడుతూ) బీడి కార్మికులను దోచుకుంటున్నారు. మెటీరియల్‌ను జోకివ్వకుండా అందాజ్ (సుమారు) కొలతలతో ఇస్తుంటారు.

2. వెయ్యి బీడీలకు సరిపడని మెటీరియల్ కార్మికులకు ఇవ్వకపోవడంతో దాని పర్యావసానం బీడీలు తక్కువ తయారు అవుతాయి. తక్కువయిన బీడీలకు సరిపడ మెటీరియల్ కొని సరి చేయాలి. లేదా ప్రతి వెయ్యి బీడీలలో తక్కువ ఇచ్చే వారికి రూ.3ల చొప్పున కట్ చేస్తారు. కమీషన్ ఏజెంటు ఇచ్చే మెటీరియల్‌ను బట్టి రూ.600 నుండి 800 బీడీలు తయారు అవుతాయి. మిగతా బీడీలకు మెటీరియల్ కార్మికుల సొంత డబ్బుతో కొని చేయాలి. లేదా కటింగ్ భరించాలి.

3. బీడి కార్మికులకు ప్రభుత్వ లెక్కల ప్రకారం ప్రతి వెయ్యి బీడిలకు కనీసవేతనం రూ.57.42 పైసలు ఇవ్వాలి. కాని కంపెనీ యజమాని, కమీషన్ ఏజెంటు పిఎఫ్, నాన్ పిఎఫ్ తేడాతో కనీసవేతనం ఇవ్వకుండా మోసం చేస్తున్నారు. పిఎఫ్ కార్మికులకు రూ.50 నుండి రూ.58లు నాన్ పిఎఫ్ వారికి రూ.40 నుండి రూ.45 ఇస్తున్నారు. కొన్ని చోట్ల ప్రతి వెయ్యికి నాన్ పిఎఫ్ వారికి రూ.35 నుండి రూ.38 వరకు ఇస్తున్నారు.

4. బీడి కార్మికులు కమీషన్‌దారు (ఏజెంటు) వద్ద తీసుకొని మెటీరియల్‌తో మరునటి రోజే కార్మికులు బీడీ రూపంలో తయారు చేసి లెక్కలు అప్పగిస్తున్నారు. కాని కార్మికులకు ఇచ్చే వేతనం కొరకు మూడు నుండి ఆరు నెలల వరకు ఆగాలి. వారు ఇచ్చిన డబ్బులు తీసుకోవాలి. గట్టిగా అడిగితే ఆకు, పొగాకు వేయనని, పిఎఫ్ కట్ చేస్తానని బెదిరిస్తారు. అత్యవసర కూలికావాలంటే ప్రతి వెయ్యి బీడీలకు రూ.30ల నుండి రూ.40 మాత్రమే ఇస్తున్నారు.

5. కార్మికులు బీడీలు తయారు చేశాక కమీషన్ ఏజెంటు వద్ద బీడీలు లెక్కలు (జమ) కట్టేటప్పుడు పదివేల బీడీలు వేస్తే ఐదువేల బీడీలు పిఎఫ్ క్రింద, ఐదువేలు నాన్ పిఎఫ్ క్రింద (పిఎఫ్ ఉన్నవారికి) లెక్క (జమ) కడతారు. అలాగే కమీషన్ ఏజెంట్లు డబ్బులు చెల్లిస్తారు. కమీషన్ ఏజెంటు బీడీలు సరిగా లేవనే పేరుతో బీడీలు లెక్క (జమ) తీసుకొనేటప్పుడు అదనంగా బీడి కట్ట తీసుకుంటారు. ఒక్కొక్క కార్మికురాలు 15నుండి 20వేల బీడీలు చేస్తే ఆ లెక్క సందర్భంగా 700 నుండి వెయ్యి బీడీల వరకు కట్ చేసుకుంటాడు.

6. కార్మికులు తయారు చేసే బీడీలకు లెక్కలు వ్రాసే కార్డులు కంపెనీయే అందించాలి. కాని అలా ఫ్రీగా సప్లై చేయాల్సిన కార్డులకు సైతం కమీషన్‌దారులు రూ.5నుండి రూ.10వరకు నెలనెల కట్ చేస్తారు.

7. కమీషన్ ఏజెంటు ప్రభుత్వానికి తాను చెల్లించాల్సిన లేబర్ లైసెన్స్ ఫీజు రూ.365 కూడా కార్మికుల నుండి వసూలు చేస్తారు. లేబర్ లైసెన్స్ రెన్యువల్ పేరుతో ప్రతి కార్మికుల నుండి రూ.15 నుండి రూ.20 వరకు ప్రతి సంవత్సరం కమీషన్ ఏజెంట్లు వసూలు చేస్తున్నారు. మరికొందరు 6నెలలకోసారి చేస్తున్నారు.

8. బీడీలు చుట్టే సుమారు 70వేల మంది కార్మికులలో

కేవలం 20వేల మందికే కంపెనీ గుర్తింపుకార్డులున్నాయి. మిగతా వారికి కంపెనీ ఎలాంటి గుర్తింపుకార్డులు ఇవ్వడం లేదు. కార్మికులకు కనీసవేతనాలు ఇవ్వకుండా ప్రధానంగా శ్రమ దోపిడి చేస్తున్నారు. ఇది అన్నింటికంటే ప్రధానమైన దోపిడి.

9. 95శాతం మహిళలపై టేకేదారులు లైంగిక వేధింపులకు పాల్పడుతున్నారు.

10. ప్రతి కంపెనీలలో 10 నుండి 15 మంది వరకు ప్యాకర్స్ ఉంటూ, సుమారు 10 నుండి 12గంటలు పని చేస్తున్నారు. వీరికి కనీసవేతనాలు లేవు. కార్మికులు బీడీలు తయారు చేశాక భట్టీ కార్మికులు భట్టీలో వేడి చేస్తారు. ప్రతి కంపెనీ బ్రాంచీలలో ఇద్దరు, ముగ్గురుంటారు. వీరికీ కనీసవేతనాలు లేవు. భట్టీ వేడిని తట్టుకోవడానికి రక్షణ పరికరాలు, అదనపు అలవెన్సును యాజమాన్యం ఇవ్వడం లేదు. చెకర్స్‌కు నెలసరి వేతనంగా రూ. 1500 నుండి రూ. 2500 వరకు ఇస్తున్నారు.

ఇలా బీడి కంపెనీ యాజమాన్యం, కమిషన్ ఏజెంట్లు కుమ్మక్కై కార్మికులను బహుముఖంగా దోచుకుంటున్నారు. కార్మికుల శ్రమను జలగల్లా పీల్చుకతింటున్నారు.

11. బీడీ కార్మికుల సంక్షేమానికి కోట్ల రూపాయలు కేటాయిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. వేల మంది బీడి కార్మికుల పిల్లలు చదువుకుంటే, పదుల సంఖ్యలో మాత్రమే స్కాలర్ షిప్పులు మంజూరవుతున్నాయి.

12. బీడి కార్మికులకు వేలాది ఇళ్లు ఇస్తామని ప్రతి సంవత్సరం ప్రభుత్వం ప్రకటిస్తోన్నది. 2005 సంవత్సరంలో ఏకంగా పదివేల ఇళ్లు ఇస్తామంటే జిల్లాలో 2561 మంది రూ. 5,000 చొప్పున డి.డి.లు కట్టారు. పదినెలలు అవుతున్నా ఇళ్ళ మంజూరుపై నేటికి అధికార ప్రకటన రాలేదు.

13. గుర్తింపుకార్డు ఉన్నవారికి ఇఎస్ఐ, వైద్య సౌకర్యం నామమాత్రంగా ఉంది. సంక్షేమ పథకాల అమలు, వైద్య సౌకర్యాల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించడం లేదు. ఈ పరిశ్రమల నుండి ప్రతి వెయ్యి బీడీలకు రూ. 11.45పైసలు కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం వసూలు చేస్తున్నది. వీరి సంక్షేమం కొరకు చేసే ఖర్చు, పత్రికా ప్రకటనలకు మాత్రమే పరిమితమౌతున్నది.

డిమాండ్స్:

కావున వీరి ప్రధాన సమస్యలైన గుర్తింపుకార్డులకోసం, కనీసవేతనాల కోసం, పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించాలి. ఆకు, పొగాకు దోపిడి, ఎక్స్‌ట్రా కట్టల దోపిడి, ఇసాబు (లెక్క) దోపిడి, లైసెన్స్ పేరిట కార్మికుల నుండి చేనూ వసూలు, టోపిడి, కంపెనీల వారీగా ఉన్న సమస్యలపై, ఇళ్లు, విద్యా, వైద్య ఇతర సంక్షేమ పథకాలపై ఆందోళన-పోరాటాలు చేసి పరిష్కరించుకోవాలి.

- ఎం. చుక్కయ్య, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి,
వరంగల్‌జిల్లా ఎ.పి.బీడీ & సిగార్ వర్కర్స్
యూనియన్ కన్వీనర్.

మేడే శుభాకాంక్షలతో...

aii ea

Insurance Corporation Employees' Union

VISAKHAPATNAM DIVISION (Regd. No.D.256I75)

VISAKHAPATNAM (Andhra Pradesh)

(Affiliated to All India Insurance Employees' Association Through S.C.Z.I.E.F.)

❑ పుస్తక పరిచయం

ట్రేడ్ యూనియన్ చైతన్యం-సోషలిస్టు చైతన్యం



అమరజీవి పుచ్చలపల్లి సుందరయ్య జగమెరిగిన కమ్యూనిస్టు నాయకులు. వీరతెలంగాణా విప్లవపోరాట సారధి. స్వాతంత్ర్య సమర యోధుడు. కార్మికవర్గ అంతర్జాతీయ దీక్షాదినం మే1 సుందరయ్యగారి జయంతి, మే 19న ఆయన వర్ధంతిని వాడవాడలా ఘనంగా జరుపుకోబోతున్నారు. అంతగొప్ప విప్లవనేత సిఐటియు ఆంధ్ర ప్రదేశ్ కమిటీ ఉపాధ్యక్షులుగా 80వ దశకంలో వున్నారు. రాష్ట్ర కార్మికవర్గానికి సేవలందించారు.

1982 అక్టోబర్‌లో విజయవాడలో ట్రేడ్ యూనియన్ రంగంలో వనిచేసే పార్టీ కార్యకర్తలకోసం నిర్వహించిన రాజకీయ పాఠశాలలో సుందరయ్యగారి ప్రసంగం కార్మికవర్గానికి దిశానిర్దేశం చేసింది. ప్రస్తుతం వున్న భూస్వామ్య, పెట్టుబడిదారి సమాజం స్థానే సోషలిస్టు సమాజం స్థాపించడానికి కార్మికవర్గం ఎలాంటి కృషి చేయాలి? అనే విషయాన్ని కామ్రేడ్ సుందరయ్య గారు ఎంతో విపులంగా వివరించారు. ఆయన ప్రసంగం నుండి కొన్ని ముఖ్యాంశాలను సంక్షిప్తంగా ఇక్కడ ఇస్తున్నాము.

★★★

కార్మికవర్గం లక్ష్యం : కార్మికుల ఆర్థిక కోర్కెలు తీర్చడం, వారి పరిస్థితులు మెరుగుపర్చుకోవడం, యజమానుల అక్రమాల, జులుంనుండి రక్షించుకోవడం వరకు ట్రేడ్ యూనియన్లు పరిమితమై పని చేయగలవు. కానీ పెట్టుబడిదారీ దోపిడీ, పీడననుండి తప్పించు కోలేరు. అందువల్ల కార్మికవర్గం దోపిడి లేని ఒక కొత్త సమాజాన్ని- సోషలిస్టు సమాజాన్ని నిర్మించుకోవాలనే ఉన్నత లక్ష్యంకోసం పని చేయాలి. అది సాధ్యమేనని చరిత్ర నిరూపించింది. కారల్‌మార్క్స్, ఏంగెల్స్‌లు చెప్పినట్లుగా కార్మికవర్గం తన మిత్రవర్గాలను, ఇతర ప్రజానీకాన్ని కలుపుకొని వారి హక్కులకోసం కూడా పోరాడుతూ తన నాయకత్వంలో ఈ నూతన సమాజాన్ని సాధించాలి.

ట్రేడ్ యూనియన్ చైనత్యం- సోషలిస్టు చైతన్యం : ఈ నూతన సమాజ స్థాపనకోసం కార్మికవర్గానికి ట్రేడ్ యూనియన్ చైతన్యం మాత్రమే వుంటే సరిపోదు. దానికన్నా ఉన్నతమైన సోషలిస్టు చైతన్యం వుండాలి. తమ ఆర్థిక అవసరాలు, హక్కుల పరిరక్షణ కోసం యజమానుల మీద, ప్రభుత్వంతోనూ పోరాడటానికి కార్మికవర్గం ట్రేడ్ యూనియన్ చైతన్యంతో ముందుకు వస్తుంది. దీన్ని ఆర్థిక చైతన్యమని కూడా అంటారు. ఇది తన నిత్యజీవితావసరాల నుండే కార్మికవర్గానికి లభిస్తుంది.

అలా కాకుండా తమ పరిస్థితికి ప్రస్తుత పెట్టుబడిదారి ఆర్థిక విధానమే కారణమని, ఈ వ్యవస్థను దాన్ని నడిపే కోర్టులు, పోలీసులు, అధికారవర్గాల (రాజ్యాంగయంత్రం)ను మార్చివేసి దాని స్థానంలో సోషలిస్టు సమాజం ఏర్పరచిననాడే తమకు విముక్తి లభిస్తుందని గుర్తించడమే సోషలిస్టు చైతన్యం! ఈ చైతన్యంతో ఇతర మిత్రవర్గాలను, ప్రజానీకాన్ని కలుపుకొని, సోషలిస్టు సమాజంకోసం చేసే పోరాటాలకు నాయకత్వం వహించవలసిన చారిత్రక కర్తవ్యాన్ని కార్మికవర్గం చేపట్టాలి. సోషలిస్టు చైతన్యం దానంతటదే కార్మికవర్గానికి కలగదు. బయట నుండి ఆచైతన్యం అందజేయాలి.

'ట్రేడ్ యూనియన్' అనేది కార్మికవర్గం యొక్క ప్రాథమిక నిర్మాణరూపం మాత్రమే! ఇంతకుముందు చెప్పినట్లుగా అది పరిమిత స్థాయిలో కార్మికవర్గం యొక్క రోజువారి అవసరాలు తీరుస్తుంది తప్ప వారిని పూర్తిగా వేతన బానిసత్వం నుండి విముక్తం చేయలేదు. కారల్‌మార్క్స్, ఏంగెల్స్ చెప్పినట్లు తద్వారా వారు ఇనుప సంకెళ్ళకు బదులు బంగారు సంకెళ్ళు సాధించుకోగలరు.

కమ్యూనిస్టు పార్టీ అనేది కార్మికవర్గపు అగ్రగామి దళం. మార్క్సిజం- లెనినిజం మూలసూత్రాల మీద ఆధారపడి పని చేస్తుంది. కార్మికవర్గంలో బాగా చైతన్యం గల వ్యక్తులు మార్క్సిజం- లెనినిజంను అవగాహన చేసుకుని సోషలిస్టు చైతన్యం పొందినవారు కమ్యూనిస్టు పార్టీగా ఏర్పడి, పార్టీ నాయకత్వాన ఇతర మిత్రవర్గాలను కూడగట్టుకుని రాగలిగిన కార్మికవర్గ అగ్రగామి దళంమాత్రమే విప్లవాన్ని సాధించగలరు. ఇది మన ఆశయం- కర్తవ్యం!

సోషలిస్టు చైతన్యంతో ఇతర సెక్షన్ల ప్రజానీకాన్ని ముఖ్యంగా రైతాంగాన్ని కలుపుకొని వారి పోరాటాలకు నాయకత్వం వహించవలసిన చారిత్రక రాజకీయ బాధ్యతను కార్మికవర్గం చేపట్టవలసిన సమయం ఆసన్నమయింది. "కార్మికవర్గం తన ఫ్యాక్టరీలు, పని ప్రదేశాల్లోనే కాకుండా నివాసప్రాంతాల్లో కూడా కృషి చేయాల్సిన అవసరముందని" కామ్రేడ్ సుందరయ్యగారు 24 సంవత్సరాల క్రితమే చెప్పడం వారి దూరదృష్టికి నిదర్శనం. దీన్నే నేడు ప్రపంచవ్యాప్తంగా కూడా అందరూ గుర్తిస్తున్నారు.

అదే ప్రసంగంలో ఆయన "సామ్రాజ్యవాదుల ఆధిపత్యంలో వుండే ప్రపంచబ్యాంకు, ఐఎంఎఫ్‌ల నుండి ప్రభుత్వాలు అప్పులు తెచ్చుకుంటూ వాటి షరతులను ఆమోదించడం ప్రమాదకరమని" హెచ్చరించారు. మార్క్సిస్టు లెనినిస్టు అవగాహనతో మన సమాజాన్ని విశ్లేషించి సోషలిజం స్థాపనకు అనుసరించవలసిన మార్గాన్ని ఈ ప్రసంగంలో సవివరంగా తెలియజేశారు. ఆయన ప్రసంగాన్ని "కార్మికసంఘాలు- కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం" పేరుతో పుస్తకంగా ప్రచురించారు. ముఖ్యంగా కార్మికరంగంలో ట్రేడ్ యూనియన్ల పని విధానాన్ని, సోషలిజం సాధనలో కార్మికవర్గం నిర్వహించవలసిన చారిత్రక నాయకత్వ బాధ్యతను తెలియజేసే ఈ పుస్తకాన్ని ప్రతి కార్యకర్త తప్పక చదవాలి.

- ఎ.సత్యభాస్కర్

(కార్మిక సంఘాలు కమ్యూనిస్టు పార్టీ నిర్మాణం- పుచ్చలపల్లి సుందరయ్య, ప్రజాశక్తి ద్వితీయ ప్రచురణ :1993)

అంతర్జాతీయం

ప్రజా విజయం



"ప్రజలే చరిత్ర నిర్మాతలు" అన్న సత్యాన్ని నేపాల్ ప్రజలు మరోసారి రుజువు చేశారు. రాజుపాలన పోవాలి, ప్రజాస్వామ్యం రావాలని ప్రజలు చేసిన పోరాటం విజయవంతమైంది.

2005 ఫిబ్రవరిలో రాజు రద్దు చేసిన పార్లమెంటును 2006 ఏప్రిల్ 28న పునరుద్ధరించారు. అదేరోజు నేపాల్ కాంగ్రెసు నేత గిరిజాప్రసాద్ కోయిరాలా (81) ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు.

హిమాలయ పర్వత సానువుల్లో ఉన్న నేపాల్ గత కొంతకాలంగా సంక్షోభాల సుడిగుండంలో చిక్కుకున్నది. రాజరికానికి, ప్రజాస్వామ్యానికి మధ్య రాజుకున్న నిప్పు ప్రజాస్వామ్య పునరుద్ధరణోద్యమంగా రూపుదిద్దుకున్నది. 18రోజులపాటు సాగిన వీరోచిత పోరాటంలో లక్షలాది ప్రజలు అన్ని వర్గాల నుండి పాల్గొన్నారు. జి ఫాంట్ నాయకత్వంలో బ్యాంకు, టెలికాం, రవాణా కార్మికులు, ప్రభుత్వ ఉద్యోగులేకాదు, అత్యవసర సర్వీసుల నిర్వహణా చట్టాన్ని ఉల్లంఘించి అంతా సమ్మెలో పాల్గొన్నారు.

రాజు జ్ఞానేంద్ర నేపాల్ రాజధాని ఖాట్మండును సైన్యంతో నింపేశాడు. పగటిపూట కర్ఫ్యూ, కనిపిస్తే కాల్చివేత ఉత్తర్వులు జారీ చేశాడు. హెలికాప్టర్‌లో పహారా ఏర్పాటు చేశారు. భాష్పవాయు ప్రయోగం, తుపాకుల కాల్పులలో 16మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రతిరోజు ఖాట్మండు పెద్ద ప్రదర్శనలతో హోరెత్తింది. ప్రజా ఉద్యమం ధాటికి రాజు తలవంచక తప్పలేదు. స్వేచ్ఛ, ప్రజాస్వామ్యం కోసం ప్రజలు ఎంతకైనా తెగిస్తారని నేపాల్ అనుభవాలు సుస్పష్టం చేశాయి.

★★★

21వ శతాబ్దంలో కూడా రాచరిక పాలనసాగుతున్న కొన్ని దేశాలలో నేపాల్ ఒకటి. ఆ వ్యవస్థను వదిలించుకోవడానికై ప్రజలు సుదీర్ఘ పోరాటాలు సాగించారు. 1990లో ప్రజాస్వామ్యం, రాచరికం కలగలిసిన రాజ్యాంగబద్ధమైన రాజ్యవ్యవస్థ అవతరించిం ది. అప్పుడు రాజు బీరేంద్ర పరిపాలన సాగిస్తున్నారు. జూన్ 2001లో జ్ఞానేంద్రకు పట్టాభిషేకం జరిగింది. క్రమంగా జ్ఞానేంద్ర నిరంకుశ పాలనకు పూనుకున్నారు. ప్రభుత్వంలో మితిమీరిన జోక్యంతో 2005 ఫిబ్రవరిలో పార్లమెంటును రద్దు చేశారు. సంపూర్ణ అధికారాలను స్వాధీనం చేసుకున్నారు. దేశంలోని రాజకీయ నాయకులను గృహనిర్బంధంలో ఉంచారు. అత్యవసర పరిస్థితి విధించి, పత్రికలపై ఆంక్షలు పెట్టారు. ఫోనులు, ఇంటర్‌నెట్ లైన్లు కట్ చేశారు.

రెండోవైపు నేపాల్ ఆర్థికస్థితి సంక్షోభంలో కూరుకుపోయింది. ప్రపంచంలో నేపాల్ అతి పేద దేశం. 42శాతం ప్రజలు దారిద్ర్యరేఖకు దిగువన ఉన్నారు. నిరుద్యోగం 47శాతం. దేశంలోని 10శాతం ధనికులకు జాతీయ ఆదాయంలో 30శాతం పోతున్నది. పేదల్లోని 10శాతం మంది కేవలం 10శాతం మాత్రమే అందుతోంది. ఆర్థిక అసమానతలు తీవ్ర స్థాయికి చేరాయి. దళితులపై వివక్షత కొనసాగుతున్నది. అక్కడి ఆర్థిక వ్యవస్థకు కీలకమైనది పర్యాటక రంగం. మావోయి స్టుల వల్ల పర్యాటక రంగం దెబ్బతింది. ఉపా ధి లేక వయస్సులోని మగవారు భారత, గల్ఫ్ దేశాలకు వలసవెళ్తున్నారు. ఈ స్థితి లోనూ రాజుగారి విలాసాలకు ఏటా రూ. 62కోట్లు ఖర్చు కావడం ప్రజల ఆగ్రహాన్ని పెంచింది.

ఈ నేపథ్యంలో నేపాల్ కాంగ్రెసు, నేపాల్ కమ్యూనిస్టు పార్టీ, ఇతర రాజకీయ పార్టీలు 'ఏడు పార్టీల కూటమి'గా ఏర్పడ్డాయి. ప్రజాస్వామ్య పునరుద్ధరణకోసం పెద్దఎత్తున ఉద్యమించాయి. ఈ కూటమితో మావోయిస్టులు ఐక్యకార్యాచరణకు పూనుకున్నారు. 12 అంశాలపై కార్యాచరణకు ఏకాభిప్రాయం కుదిరింది. ఉమ్మడి లక్ష్యం రాజరిక పాలనకు అంతం పలకడం, ప్రజాస్వామ్యాన్ని పునరుద్ధరించడం. ఈ ఎజెండాతో ఐక్యంగా ముందుకు సాగారు. రోజులు గడిచేకొద్ది సమ్మె తీవ్రత పెరిగింది. "జ్ఞానేంద్ర దొంగ-దేశం వదిలి వెళ్ళాలి" "పారస్‌ను (జ్ఞానేంద్ర కొడుకు) ఉరి తీయాలి" అనే నినాదాలు మారుమ్రోగాయి. జ్ఞానేంద్ర దిష్టిబొమ్మలను వెళ్ళాడదీసి టైమర్లతో తగలపెట్టారు. ఈ నిరసన పరాకాష్ట కావడంతో భారత ప్రభుత్వం దూతను పంపి రాజుకు తన విధానాన్ని తెలిపింది. కొత్త ఎత్తుగడల కోసం ప్రయత్నించిన రాజు అంతర్జాతీయంగా కూడా బలహీనపడ్డారు. దానితో తలవంచారు.

ఏడు పార్టీల కూటమి భారత దేశంలోని సిపిఐ(ఎం)తో సంప్రదింపులు జరిపింది. "నేపాల్ ప్రజాస్వామ్య పునరుద్ధరణ ప్రాథమిక షరతుగా పార్లమెంట్‌ను పునరుద్ధరించాలి. పార్లమెంట్‌లో రాజకీయ పార్టీల బలాబలాలకు అనుగుణంగా మధ్యంతర ప్రభుత్వం ఏర్పడాలి. రాజ్యాంగ సభ ఇచ్చే నిర్దేశం మేరకు దేశంలో రాజకీయ వ్యవస్థ నూతన రూపం తీసుకోవాలి... వంటి సీతారాం ఏచూరి ప్రతిపాదించిన నాలుగంచెల ఫార్ములాను ఏడు పార్టీల కూటమి స్థూలంగా అంగీకరించింది.

25న జరగాల్సిన నిరసన ప్రదర్శన విజయోత్సవ ర్యాలీగా మారి, ఏడు పార్టీల కూటమి కోయిరాలాను ప్రధానిగా నామకరణం చేశాయి. పార్లమెంటు పునరుద్ధరణ, రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు ఆలస్యం జరిగితే ప్రజలు సహించే స్థితిలో లేరు. అందుకే వాళ్ళ అధికారం చేపట్టబోయే నాయకులను "నెతారు సావదాన్" (నాయకుల్లారా జాగ్రత్త!) అంటున్నారు. ప్రజలు కోరుకున్నట్లు రాచరికం అంతమై, పార్లమెంటును పునరుద్ధరించి, రాజ్యాంగ పరిషత్‌ను ఎన్నుకుని నూతన రాజ్యాంగాన్ని రూపుదిద్దితే అప్పుడే నిజంగా నేపాలీ ప్రజల చిరకాల వాంఛ ప్రజాస్వామ్యం నెలకొన్నట్లు అవుతుంది. అదే అమర వీరులకు నిజమైన నివాళి.

టి.ఎన్.వి.రమణ,

మే డే శుభాకాంక్షలతో...

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ

ఆదిలాబాద్ రీజియన్

జీవితం ఎంతో విలువైనది. 10 ని॥లు ఆలస్యమైనా సురక్షితంగా ప్రయాణించండి.

సురక్షితమైన ప్రయాణానికి విశ్వసనీయమైనది ఆర్.టి.సి. బస్సు

రూ॥200/-ల క్యాటు కార్డుతో సం॥ పాటు అన్ని రకాల ఛార్జీలపై 10% రాయితీ మరియు 1.50 లక్షల **ప్రమాద పరిహారం**

రెన్యువల్ చేయబడ్డ కార్డుతో 2వ సం॥ నుండి 4వ సం॥ వరకు 2.00 లక్షల ప్రమాద పరిహారం.

జూబ్లి టిక్కెట్లు కొనండి వారం రోజుల పాటు ఎక్కడి నుండి ఎక్కడికైనా ప్రయాణించండి.

ఆదిలాబాద్ - హైదరాబాద్ రూటులో తిరుగు ప్రయాణపు ఛార్జీపై 10% రాయితీ పొందండి.

టెలిఫోన్ ద్వారా మీ సీటు రిజర్వు చేసుకోండి.

అద్దెకు బస్సులు పొందండి.

	జూబ్లి హైటెక్	జూబ్లి హైటెక్ ఇంటర్ స్టేట్	జూబ్లి ఎక్స్‌ప్రెస్
పెద్దలకు	700	1100	600
పిల్లలకు	350	550	300

సీజన్ టిక్కెట్టు కొని 20 రోజుల ఛార్జీతో నెల రోజులు ప్రయాణించండి.

పురుషోత్తం నాయక్, రీజనల్ మేనేజర్, ఆదిలాబాద్

❑ సర్వే

మృత్యు కూపాలైన మైక్రోఫైనాన్స్‌లు



సిఐటియు రాష్ట్ర కమిటి చీరాల ప్రాంతంలో మార్చి 16,17 తేదీల్లో మైక్రో ఫైనాన్స్ సంస్థలపై సర్వే చేసింది. సిఐటియు రాష్ట్ర కార్యదర్శి అజయ్‌కుమార్, చీరాల డివిజన్ సిఐటియు నాయకులు సి.కొండయ్య, చేనేత కార్మిక నాయకులు జ్వాల నర్సింహారావు బృందంలో ఉన్నారు. రెండురోజులపాటు ఈపూరుపాలెం, రామకృష్ణాపురం, అయోధ్యనగర్, సిండికేట్ కాలనీ, బుర్లవారిపాలెం, జయంతిపేట, వేటపాలెం, సర్వోదయ కాలనీల్లో వివరాలను సేకరించారు. పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టిన 'షేర్', 'స్పందన' తదితర సంస్థల ప్రతినిధులతో బృందం చర్చించింది. ఈ పరిశీలనలో అనేక అంశాలు వెలుగుచూశాయి.

హైదరాబాదు కేంద్రంగా పనిచేస్తున్న 'షేర్ మైక్రో ఫైనాన్స్ లిమిటెడ్' సంస్థ 10వేల మందికి, స్పందన మైక్రోఫైనాన్స్ సంస్థ ఎనిమిది వేలమందికి పైగా రుణాలు ఇచ్చారు. ప్రతి వెయ్యి రూపాయలకు వారానికి రూ.20ల చొప్పున అసలు, రూ.3లు వడ్డీ కలిపి రూ.23లను 50వారాల్లో వసూలు చేస్తున్నారు. రూ.5000ల నుంచి రూ.10,000ల వరకు అప్పులిచ్చేముందు ఐదుగురి నుంచి 10మందితో గ్రూపును తయారు చేస్తున్నారు. గ్రూపులో ఏ ఒక్క సభ్యురాలు కిస్తీ చెల్లించకపోయినా మిగిలిన సభ్యులదే పూచి.

గ్రూపులోని సభ్యులంతా ఒక్కొక్కరు రూ.10వేల రుణం తీసుకుంటే ఇన్సూరెన్స్ కింద రూ.250లు చెల్లించాలి. మరో రూ.250లు బ్యాంకు ఖర్చుల కింద మినహాయించుకుంటారు. మొదటివారం నుంచి చివరివారం వరకు మొత్తం మీద రూ.1500 వడ్డీ చెల్లించాలి. అంటే బ్యాంకు ఖర్చులు, ఇన్సూరెన్స్‌తో కలిపి 2వేల రూపాయల వడ్డీ వసూలు చేస్తారు. అంటే 40శాతం వడ్డీ. అప్పులు తీసుకున్న సభ్యులంతా ప్రతివారం రు.10 పొదుపుకింద కట్టాలి. పొదుపుకు ఎలాంటి వడ్డీ వుండదు. సదరు ఫైనాన్స్ సంస్థ వద్ద అప్పు తీసుకున్నంత కాలం పొదుపు కొనసాగుతుంది. పొదుపుపై వడ్డీ కలుపుకుంటే మరో 5శాతం అదనంగా పెరుగుతుంది. పేదలకు, వృత్తిదారులకు తక్కువ వడ్డీకి రుణాలిస్తున్నామని చెబుతున్న ఈ సంస్థలు వారివద్ద నుంచి 45శాతం వడ్డీని వసూలు చేస్తున్నారు.

ఫైనాన్స్ సంస్థలకు 200శాతం లాభాలు తెచ్చిపెట్టే పథకమిది. ఒక ప్రాంతంలో 2వేలమందికి రు. 10వేల చొప్పున రుణం ఇస్తే 3 నెలలకు రూ.55లక్షల 20వేలు వసూలు అవుతుంది. ఈ మొత్తాన్ని తిరిగి 552మందికి అప్పుగా ఇస్తారు. 6నెలలకు మరో 552మందికి... ఇలా అప్పులిస్తూపోతే, రెండు కోట్ల పెట్టుబడితో సంవత్సరానికి రూ.4కోట్ల సంపాదిస్తున్నారు.

ఇచ్చిన అప్పుల వసూలకు సంస్థల ప్రతినిధులు అమానవీయ పద్ధతులు అవలంబిస్తున్నారు. డబ్బులు (కిస్తీలు) కట్టలేని మహిళల ఇంటిముందు గ్రూపులోని మిగిలిన సభ్యులను పోగేసి ఒత్తిడి చేయించడం, బలవంతంగా ఇంటిలో వస్తువులను అయినకాడికి అమ్మించి డబ్బులు జమ చేసుకోవడం నిరంతరంగా జరుగుతున్నది. తోటవారిపాలెంలో కిస్తీ కట్టలేక ఊరు విడిచి వెళ్ళిన

వినిమయ ధరల సూచిక
(బేస్ 2001=100)

సెంటర్ సీరిస్	జనవరి 2006	ఫిబ్రవరి 2006	లింకింగ్ ఫ్యాక్టర్ (1982=100)
హైదరాబాద్	113	113	4.79
గుంటూరు	117	117	4.57
విశాఖపట్నం	116	115	
వరంగల్	119	118	
విజయవాడ	116	116	
గోదావరిఖని	121	121	
రాష్ట్ర సీరిస్			
విజయనగరం	121	120	
రాజమండ్రి	125	124	
జగ్గయ్యపేట	125	125	
తిరుపతి	122	121	
కొత్తగూడెం	122	121	
నిజామాబాద్	126	125	
ఆలిండియా	119	119	4.63
ఎ.పి	120	119	
లింకింగ్ ఫ్యాక్టర్	**1971=100**	**1960=100**	**1982=100**
విశాఖపట్నం	2.48	1.87	4.64
రాజమండ్రి	2.55	1.81	4.26
వరంగల్	2.36	1.90	4.75
ఎన్ఎస్‌బి కాంప్లెక్స్	2.52	1.89	4.21
ఎ.పి	-	-	-
గోదావరిఖని (ఎంజిపి)	2.49	-	4.45
విజయవాడ	-	-	4.28
విజయనగరం	-	-	3.93
కొత్తగూడెం	-	3.25	4.58

సమాచార వనరు : డైరెక్టరు ఆఫ్ ఎకనమిక్స్ & స్టాటిస్టిక్స్ - ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము జారీ చేసినది.
ది లేబర్ బ్యూరో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా

వారి ఇళ్ల తలుపులు బద్దలు చేసి ఇంట్లోని టేబుల్ ఫ్యాన్లను అమ్మి షేర్, స్పందన సంస్థలు కిస్తీలకు జమ చేసుకున్నాయి. కోలమూడి జ్యోతి అనే మహిళ భర్త సంస్థల వత్తిడి తట్టుకోలేక పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. మరునాడు వచ్చిన సంస్థల ప్రతినిధులు తన భర్త శవదహనసంస్కారం జరగకముందే తనవద్ద కిస్తీ డబ్బులు వసూలు చేశారని జ్యోతి రోదిస్తూ చెప్పింది.

ఈపూరుపాలెం ప్రాంతంలో 25మంది చేనేత కార్మికులు షేర్, స్పందన గ్రూపుల వద్ద అప్పులు తీసుకుని కిస్తీలు కట్టలేక ఆత్మహత్యలు చేసుకున్నారు. అనేక కుటుంబాలు వీరి ఒత్తిళ్లకు తాళలేక ఊరువదిలి వెళ్ళారు. ప్రతి కాలనీలో మూడు, నాలుగు కుటుంబాలు ఊరు వదిలి వెళ్ళి పోయినట్లు మా ప్రతినిధి బృందం దృష్టికి వచ్చింది. డబ్బులు (కిస్తీలు) కట్టని వారిని 'నువ్వు కూడా చావు. బాకీ రద్దు చేసి మట్టి ఖర్చులు ఇస్తాం' అంటూ అవమానకరం గా మాట్లాడుతున్నారని బాధితులు తెలిపారు. కిస్తీలు చెల్లించాల్సిన వారం వస్తుందంటేనే తమకు వెన్నులో వణుకు పుడుతుందని మహిళలు తమ గోడును వెళ్లబోసుకున్నారు. డబ్బు కట్టలేని మహిళలను గృహనిర్బంధం చేసి వాకిట్లో తిష్ట వేసిన ఘటనలు కోకొల్లలు. ప్రజలు ఈ సంస్థల పట్ల బెంబేలు పడిపోతున్నారు.

మైక్రోఫైనాన్స్ సంస్థలు అప్పులిచ్చేందుకు రోజుకూలీలు, భవననిర్మాణ కార్మికులు, చిరువ్యాపారులు, చేనేత కార్మికులు ఇతర వృత్తిదారులనే ఎంచుకుంటున్నారు. రోజువారి కూలి చేసుకుని వచ్చే డబ్బులను తమరోజువారీ అవసరాలు మానుకుని కిస్తీలు కడుతున్న మహిళలు ఉన్నారు. తలతాకట్టు పెట్టయినా కిస్తీలు చెల్లించకపోతే పరువు పోతుందనే భయంతో ఇళ్లలోని బంగారు వస్తువులు, విలువైన చీరలు, బియ్యపు డ్రమ్ములను సైతం తాకట్టు పెట్టి కిస్తీలు చెల్లిస్తున్నట్లు జయంతిపేటలోని మహిళలు బృందానికి వివరించారు.

ఇంత జరుగుతున్నా ప్రభుత్వం సరిగా స్పందించటం లేదు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకున్నా ఫలితం స్వల్పమే. మైక్రోఫైనాన్స్ దోపిడీపై సమగ్రమైన నివేదికలు పంపామని, ఆదేశాలు వస్తేనే చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్‌పి ప్రకటించారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలు శూన్యం. ఈ సంస్థలను ప్రభుత్వమే కట్టుదిట్టం చేయాలి. వేధింపు చర్యలకు పాల్పడిన వారిపై కేసులు నమోదు చేయాలి. ఆత్మహత్యలకు పురికొల్పిన వారిపై కఠినంగా వ్యవహరించాలి.

తీసుకోవాల్సిన చర్యలు:

వడ్డీని 12-15 శాతానికి పరిమితం చేయాలి. కిస్తీ చెల్లింపును వారం నుండి నెలకు మార్చాలి. ప్రభుత్వమే బ్యాంకుల ద్వారా చౌక వడ్డీకి విరివిగా రుణాలు ఇప్పించాలి. డ్వాక్రా గ్రూపుల ను మరిన్ని ఏర్పాటు చేసి పావలా వడ్డీ పథకాన్ని అమలు చేయాలి.

- సి.కొండయ్య,
చీరాల డివిజన్ సిఐటియు కార్యదర్శి.

aii ea

మేడే శుభాకాంక్షలతో...

వైజాగ్ రీజియన్ జనరల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ అసోసియేషన్

విశాఖపట్నం రీజియన్

ఇంటి నెం.48-3-3/1, శ్రీనగర్, విశాఖపట్నం - 530 016.

అంగన్‌వాడీ వేతన జి.ఓ. విడుదల చేయాలి

ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేసి అంగన్‌వాడీ కేంద్రాలను శాశ్వతం చేయాలని, రాష్ట్ర ప్రభుత్వం పెంచిన జీతాల జి.ఓ. వెంటనే జారీ చేయాలని కోరుతూ ఏప్రిల్ 18న హైదరాబాద్‌లో అంగన్‌వాడీ ఉద్యోగుల ప్రదర్శన, సభ జరిగాయి. రాష్ట్ర వ్యాపితంగా పెద్దసంఖ్యలో అంగన్‌వాడీ ఉద్యోగులు పాల్గొన్నారు.

ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేసి రెగ్యులర్ ప్రభుత్వశాఖగా మార్చి అంగన్‌వాడీ కేంద్రాల నుండి పిల్లలకు, గర్భిణీ బాలింత స్త్రీలకు మరిన్ని మెరుగైన సేవలను అందించాల్సిన అవసరం వుంది. 2001లో సుప్రీంకోర్టు కూడా ఈ అంశాన్ని చెప్పింది. దారిద్ర్యరేఖకు దిగువనా, ఎగువనా అనే దానితో సంబంధం లేకుండా ప్రతి నివాస ప్రాంతంలో అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, వీటిద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని పెంచాలని కూడా చెప్పింది. కాని ప్రభుత్వాలు ఇంకా దీన్ని పూర్తిగా అమలు చేయలేదు. పైగా పాలకులు ఐసిడిఎస్ ను నీరుగార్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఒకవైపు దారిద్ర్యం పెరిగి పోయి పౌష్టికాహార లోపంతో బాధపడే పిల్లలసంఖ్య పెరుగుతున్నది.

ఈ పరిస్థితుల్లో ఐసిడిఎస్‌ను సంస్థాగతం చేసి మరింత పటిష్టవంతంగా అమలు చేయాలని అఖిల భారత అంగన్‌వాడీ వర్కర్స్& హెల్పర్స్ ఫెడరేషన్ (సిఐటియు) కోరుతున్నది. అందుకోసం దేశవ్యాపితంగా అన్ని రాష్ట్ర రాజధానిలలో ఏప్రిల్ 18న భారీ ప్రదర్శనలు, సభలు జరిగాయి.

హైదరాబాద్‌లో జరిగిన సభలో పార్లమెంటు సభ్యులు పి.మధు సిపిఎం శాసనసభ్యులు, సిఐటియు మాజీ అధ్యక్షులు ఎం.ఎ.గఫూర్, తెలంగాణ సాయుధ పోరాటాకురాలు మల్లు స్వరాజ్యం, సిఐటియు రాష్ట్ర కార్యదర్శి వై.సిద్ధయ్య, ఉపాధ్యక్షురాలు ఎస్.పుణ్యవతి, యూనియన్ ప్రధాన కార్యదర్శి పి.రోజా, ఐద్వా రాష్ట్ర నాయకురాలు పి.నిర్మలలు ప్రసంగించారు. యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బి.లలితమ్మ ఈ సభకు అధ్యక్షత వహించారు. ప్రదర్శనకు ముందు సిపిఎం శాసనసభ్యులు ఎం.ఎ.గఫూర్‌తోపాటు యూనియన్ ప్రతినిధిబృందం ముఖ్యమంత్రికి వినతిపత్రం ఇచ్చారు. *

కవిత

చూడు చూడు స్వప్నలోకం

■ పిల్లా కుమారస్వామి

నీ ఆకలి తీరకపోతేనేం?
జిడిపిరేటు ఎంతగా పెరుగుతోంది చూడు!
నీ ఉద్యోగం వూడిపోతేనేం?
సెన్సెక్స్ పైపైకి ఎలా పోతోందో చూడు!
నీ పంటకు రేటు లేకపోతేనేం?నీ పంట ఎండిపోతేనేం?
దిగుమతుల ప్రవాహం చూడు!
చీప్‌గా దొరికే వస్తు సమూహం చూడు!
నీ ఓటుకు విలువ లేకపోతేనేం?
పార్లమెంటు ప్రశ్నలకు రేటు వుంది చూడు!
స్వేచ్ఛా ప్రతిమ నగరంలో స్వేచ్ఛ కరువైతేనేం?
ఇరాక్, ఆఫ్ఘన్‌లో ప్రజాస్వామ్యం ఎంత బాగా వందారో చూడు!
మహిళలకు హక్కులు లేకపోతేనేం?
మహిళా సాధికారతకై నేతల ఆరాటం చూడు!
నువ్వునేను తెలీకపోతేనేం?
నిన్ను నన్ను కలిపే నోకియాల మాయవుంది చూడు!

*

విముక్తి

■ మోహన్

కనులుండి చూడలేని ధృతరాష్ట్రలోకం
స్వార్థాన్నే పరమావధిగా ఎంచుకుంది.
పేరుకుమాత్రం అందరూ సోదరులే-కానీ
ప్రతి ఒక్కరిలోనూ తలవంచని కపటమే.
అణకువతో వుంటే అంతాపూజ్యమే
లేదంటే పుడుతుంది అప్పుడే త్యాజ్యం.
అస్తవ్యవస్త విధానాలతో
అవగాహనలేక ప్రజాజీవనాన్ని
భగ్నపరుస్తున్న నాయకత్వం
ఆకలిబాధలు, అప్పులు, హత్యలు, ఆత్మహత్యలు
చితికిన బాల్యాలు, చెదరిన స్వప్నాలు
తీరని కోరికలు, ఆరని వేదనలు
ఎప్పుడేం జరుగుతుందో ఊహింపలేక
ఎటు వెళ్ళాల్నో తెలియక సతమతమవుతూ
ఛిద్రమైన జీవితాలను
భద్రపరుస్తాడనే ఆశతో
భగవంతుణ్ణి నమ్ముకోవడం తప్ప
మరొకటి తెలియని అమాయకపుజనం. *

ఎవరి సురక్ష కోసం ఈ యాత్ర?



బిజెపి మరలా రథయాత్రలు ప్రారంభించింది. దేశంకోసం, ప్రజల కోసమే ఈ యాత్రలని అద్వానీ, రాజ్‌నాథ్ సింగ్‌లు బొంకినా అసలు కారణం వేరు. ఈ 8వ యాత్రను శ్రీరామనవమి రోజైన ఏప్రిల్ 6నే ప్రారంభించడం కాకతాళీయం కాదు. మతోన్మాద చిచ్చును మరలా రగిల్చి, తద్వారా ఐదు రాష్ట్రాలలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో లబ్ది పొందాలని బిజెపి పథకం వేసింది. ప్రపంచీకరణ విధానాల పట్ల ప్రజల అసంతృప్తిని దారి మరల్చడానికే ఈ సురక్షాయాత్రలు చేస్తున్నది.

రెండు సంవత్సరాల క్రితం కేంద్రంలో అధికారం కోల్పోయాక ముఠాకుమ్ములాటలతో బిజెపి కొట్టుమిట్టాడుతున్నది. అంతర్గత కుమ్ములాటలలో బిజీగా ఉన్న ఆ పార్టీకి ప్రజల సమస్యలను పట్టించుకొనే తీరికలేదు. దేశంలోనే తమది ప్రత్యేకమైన పార్టీగా చెప్పుకొన్నా, వైరుధ్యాల పార్టీగా అది ప్రసిద్ధిగాంచింది.

ప్రతిపక్ష పార్టీగా బిజెపి ఘోరంగా విఫలమైంది. పార్లమెంట్‌లో ప్రశ్నలడగటానికి లంచం పుచ్చుకున్న యంపిలలో అగ్రతాంబూలం బిజెపి వారికే. మరోపక్క వామపక్షాలు ప్రజల సమస్యలపై ఆందోళనలు నిర్వహించటం, కొన్నైనా పరిష్కరించటం బిజెపి వారికి కంటగింపయ్యింది.

తన మాతృ స్థలమయిన పాకిస్థాన్‌లో జిన్నాను లౌకికవాదిగా అభివర్ణిస్తే తన ఇమేజ్ పెరుగుతుందనుకొన్న అద్వానీకి కథ అడ్డం తిరిగింది. ఉన్న పార్టీ అధ్యక్ష పదవి పోగొట్టుకున్నాడు. ఈ నేపథ్యంలో "కోతికి కొబ్బరికాయ దొరికినట్లు" శ్రీమాన్ అద్వాని గారికి వారణాసి పేలుళ్ళ ఘటన దొరికింది. దీంతో "భారత్ ఏక్‌తా యాత్ర" ప్రకటించారు. మరి నూతన అధ్యక్షులు రాజ్‌నాథ్ సింగ్‌గారు ఏంచేయాలి? దాంతో "భారత్ ఏక్‌తా యాత్ర" "భారత్ సురక్షా యాత్రలు"గా మారింది.

కేంద్రంలోని కాంగ్రెస్ మైనార్టీలను బుజ్జగించడం వల్లనే దేశంలో ఉగ్రవాదం పెరిగిపోతోందన్నారు. మరి అద్వానిగారు హోం మంత్రిగా ఉండగా భారత్ పార్లమెంట్, ఎర్రకోట, రఘునాథ్ దేవాలయంపై రెండుసార్లు, అక్షర దేవాలయంపై ఉగ్రవాది దాడులకూ మైనార్టీల బుజ్జగింపే కారణమనుకోవాలా? యాత్రల సందర్భంగా జరిపిన ప్రెస్‌మీట్‌లో అద్వానీ, రాజ్‌నాథ్‌లు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ మైనార్టీలను బుజ్జగించడం, వామపక్షాలపై ఆధారపడటం మానేస్తే తాము మద్దతిస్తా"మన్నారు. గతంలోనూ అద్వానీ గారు పెట్టుబడిదారుల సమావేశంలో సంస్కరణలను వేగవంతంగా అమలు చేయడానికి కాంగ్రెస్‌కు తమ మద్దతును ప్రకటించారు. బిజెపి అధికార దాహానికి, ప్రపంచబ్యాంకు అనుకూల విధానానికి ఇది పరాకాష్ట. ఈ సంకేతాల ద్వారా బిజెపి మన దేశంలో లౌకిక శక్తులు బలపడకుండా చేయటానికి దేనికైనా సిద్ధమేనని తేటతెల్లమవుతున్నది. వామపక్షాల మద్దతుతో కేంద్ర ప్రభుత్వం కొనసాగితే, భవిష్యత్‌లో తమకు మనుగడ ఉండదన్న భయంతోనే ఈ కుప్పిగంతులు. అద్వానీ తమ యాత్రలు మైనార్టీఇజం వ్యతిరేకమంటున్నారు. మరోపక్క హిందూ-ముస్లింల మధ్య అవగాహన పెంపొందాలంటున్నారు. ఇది వారి రెండు నాల్కుల ధోరణికి చిహ్నం.

సురక్షా యాత్రలు మన రాష్ట్రంలో ప్రవేశించాక తెలంగాణా అంశంపై అద్వానీ ప్రసంగాలు వారి ద్వంద్వ ప్రమాణాలను, చపలచిత్తాన్ని బయటపెడుతున్నాయి. మొదటి రోజు మాట్లాడుతూ ఏకాభిప్రాయం ద్వారానే 'తెలంగాణా' అన్నారు. మరుసటి రోజు మాటమార్చి ప్రత్యేక తెలంగాణా బిల్లు మే నెలలో పార్లమెంట్‌లో పెడితే బిజెపి మద్దతిస్తుందన్నారు. కాంగ్రెస్ బిల్లు తేకుంటే టిఆర్ఎస్ పార్టీ యుపిఎ నుండి బయటకు రావాలన్నారు. టిఆర్ఎస్‌ను ఎన్‌డిఎలోకి ఆహ్వానించారు. ఇదే అద్వానీ హోంమంత్రిగా ఉన్నప్పుడు తెలంగాణాకు ప్రజలందరి ఆమోదం, అసెంబ్లీలో తీర్మానం కావాలని సెలవిచ్చారు.

యాత్రల ప్రారంభానికి అసలు కారణం మతోన్మాదాన్ని రెచ్చగొట్టడమే. దానికి తగ్గట్టుగానే యథాప్రకారం అనేక అసత్యాలను ప్రచారం చేస్తున్నారు అద్వానీ ప్రభృతులు. మోడీ పరిపాలన బ్రహ్మాండంగా ఉందనీ, గుజరాత్‌ను సురాజ్యంగా ఆయన మార్చారన్నారు. మరి మోడీ నిర్వాకం వల్ల గుజరాత్ మారణకాండలో మైనారిటీలు ప్రాణాలు కోల్పోయారే? సామూహిక కపాలాల గుట్టలు బయటపడ్డాయే? ఇవేవీ అద్వానీ కళ్ళకు కనపడటంలేదా?

1990, 92, 96లలో అద్వానీ చేపట్టిన రథయాత్రలు దేశంలో మత కలల్లోలానికి దారితీసి అనేకమంది ప్రాణాలు బలిగొనలేదా? దేశ విభజన తర్వాత జరిగిన మారణకాండ తర్వాత ప్రజలు అత్యధిక సంఖ్యలో మరణించిన సందర్భం 1990 అద్వానీ రథయాత్రలో కాదా? అద్వానీ, రాజ్‌నాథ్ సింగ్‌ల సురక్షా యాత్రల ప్రారంభం రోజే అలీఘర్‌లో మత ఘర్షణలుచోటుచేసుకుని ఆరుగురు చనిపోయారు. ఈ యాత్రలు జరగుతున్నప్పుడే ఢిల్లీలోని జుమ్మామసీద్‌లో జరిగిన రెండుపేలుళ్లలో 14 మందికి, శ్రీనగర్‌లో జరిగిన ఏడు వేర్వేరు పేలుళ్లలో 43 మందికి తీవ్రగాయాలయ్యాయి. యుపిలోనూ మత ఘర్షణలు చెలరేగాయి. ఇవి సురక్షా యాత్రలు కావు. మానవత్వ విలువల విధ్వంస యాత్రలు.

బిజెపి వైఖరికి వ్యతిరేకంగా లౌకికశక్తులు ఐక్యం కావాలి. మెజారిటీ, మైనార్టీ మతోన్మాదుల కుట్రలు విచ్ఛిన్నం చేయాలి. దేశాన్ని పరిరక్షించుకోవాలి.

– ఎ.వి.నాగేశ్వరరావు, సిఐటియు కార్యదర్శి

Printed & Published by Sri.M.A.Gafoor On behalf of CITU A.P. State Committe from N.V.B Smaraka Kendram, 1-1-1-60/4, Musheerabad, Hyderabad - 20, Type setting & Printing at Prajasakti Daily Printing Press, RTC'X' Roads, Hyderabad - 20. Editor Y. Siddaiah.

పేదరిక నిర్మూలన ధ్యేయం
పల్లె, పట్టణాలు ప్రగతిమయం

నిరుపేదల అభ్యున్నతి కోసం చిత్తశుద్ధితో అమలు చేయబడుతున్న ఇందిరమ్మ పథకం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ప్రజల స్పందన, భాగస్వామ్యం, సత్వర పేదరిక నిర్మూలనకు దోహదపడుతుంది. అప్పుడే ప్రతి పల్లె, ప్రతి పట్టణం ఆదర్శ ప్రాంతమౌతుంది.

- డా॥ వై.యస్. రాజశేఖర రెడ్డి
ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి



రాష్ట్రంలోని అన్ని గ్రామాలలోనూ విద్య, వైద్యం, రోడ్లు, డ్రైనేజి, మంచినీరు, విద్యుత్ సదుపాయాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామంలోని అర్హులందరికీ పక్కా ఇళ్ళు, మరుగుదొడ్లు, పింఛన్లు అందజేసి ఎంపిక చేసిన ప్రతి జనవాసం పరిపూర్ణాభివృద్ధి చెంది, ఆదర్శప్రాంతంగా తీర్చిదిద్దడానికి **ఇందిరమ్మ పథకం** రూపొందించడమైనది. రాబోవు మూడు సంవత్సరాలలో రాష్ట్రమంతటా **ఇందిరమ్మ పథకం**తో ప్రతి పల్లె, పట్టణం మెరుగైన మౌలిక సదుపాయాలతో ప్రజల జీవన సరళిని పెంపొందించడమే ప్రభుత్వ ధ్యేయం.

నిష్పక్షపాతంగా రాజకీయాలకు అతీతంగా గ్రామ పంచాయితీ, మున్సిపాలిటీ స్థాయిలో అమలు చేయబడుతున్న **ఇందిరమ్మ పథకం** విజయసారధులు .... ప్రజలు. ప్రతి జనవాసాన్ని వారి వారి ఆశయాలకు అనుగుణంగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వ కృషికి ప్రతి ఒక్కరూ చేయూతనివ్వాలి. కలిసికట్టుగా గ్రామ భవిష్యత్తును ఆదర్శవంతంగా తీర్చిదిద్ది, రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధికి దోహద పడాలి. గ్రామగ్రామాన్నీ ఆదర్శగ్రామంగా తీర్చిదిద్ది దేశానికే మార్గదర్శకమవ్వాలి.

తొలిదశలో భాగంగా 8,026 గ్రామ పంచాయితీలు, 1,371 మున్సిపల్ వార్డుల్లో సుమారు కోటి 82 లక్షల గ్రామీణ ప్రజానీకానికి, 45 లక్షల పట్టణ, నగర లబ్ధిదారుల ఎంపిక.

లక్ష్యాలు

పింఛన్లు : జీవనోపాధి లేక దారిద్ర్యరేఖ దిగువనున్న అర్హులైన 9.02 లక్షల మందికి నెలకు రూ. 200/- చొప్పున పింఛన్లు - 5.52 లక్షల వయో వృద్ధులకు, 2.28 లక్షల వితంతువులకు, 1.08 లక్షల వికలాంగులకు, 0.14 లక్షల చేనేత కార్మికులకు పింఛన్ల సౌకర్యం



గృహ నిర్మాణం : ఇళ్ళు లేని అర్హులైన 18.13 లక్షల మంది బడుగు వర్గాల వారందరికి మౌలిక వసతులు కలిగిన శాశ్వత గృహ నిర్మాణం

పారిశుద్ధ్యం, వ్యక్తిగత మరుగుదొడ్లు : 23.87 లక్షల గృహాలకు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం

రహదారులు : సుమారు 1500 మంది జనాభా కలిగిన 795 జనవాసాలకు తారు రోడ్ల సౌకర్యం. ఇంతవరకు రహదార్లు లేని 500 జనాభా కల్గిన 128 జనవాసాలకురోడ్ల సౌకర్యం.

త్రాగునీటి సౌకర్యం : 14,916 జనవాసాలలో రోజు ఒక్కొక్కరికి 40 లీటర్ల చొప్పున అందేలా మంచినీటి సౌకర్యం. ఫ్లోరైడ్ లాంటి కలుషిత నీరు వున్న జనవాసాలకు, పాక్షిక సౌకర్యం కలిగిన వాటికి కూడా వర్తింపు.

గృహ విద్యుత్ : దారిద్ర్యరేఖ దిగువనున్న కుటుంబాలకు కేవలం రూ. 125/-తో విద్యుత్ కనెక్షన్, ఈ పథకంలో 12 లక్షల గృహాలకు విద్యుత్ సౌకర్యం

పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు : 14,994 పాఠశాలల్లో అదనంగా తరగతి గదుల నిర్మాణం, 9,771 పాఠశాలలకు త్రాగునీటి సౌకర్యం, 14,262 పాఠశాలలకు మరుగుదొడ్ల నిర్మాణం



అంగన్ వాడీ కేంద్రాలు : ఎంపిక చేసిన గ్రామాలలో నూతనంగా 11,747 అంగన్ వాడీ కేంద్ర భవనాల నిర్మాణం. 7,891 కేంద్రాలలో త్రాగునీటి సౌకర్యం, 6,387 కేంద్రాలలో మరుగుదొడ్ల నిర్మాణం.

ఆరోగ్యం : ఆసుపత్రి ప్రసవాలకు ప్రోత్సాహం, అంటువ్యాధుల నివారణ చర్యలు, పిల్లలకు పౌష్టికాహార సరఫరా, ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమాలు.

ఇందిరమ్మ రాజ్యం - ఇంటింటా సౌభాగ్యం

జారీ చేయువారు : సమాచార, పౌర సంబంధాల శాఖ

KLV01A388

'మే' డే శుభాకాంక్షలతో...

శ్రీ కోనేరు రంగారావు
రాష్ట్ర మున్సిపల్ శాఖా మాత్యులు

శ్రీమతి సబితా ఇంద్రారెడ్డి
గనులు, భూగర్భ వనరులు
మరియు ఐ.టి. శాఖామాత్యులు

శ్రీ సర్వే సత్యనారాయణ
పార్లమెంటు సభ్యులు - సిద్ధిపేట

శ్రీ దేవేందర్ గౌడ్
శాసనసభ్యులు - మేడ్చల్

డా॥ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి
ముఖ్యమంత్రి - ఆం.ప్ర.

పురపాలక సంఘ కార్యాలయము ఉప్పల్ కలాన్

పట్టణములో వాతావరణ కాలుష్యము నివారించుటకు, ప్రజల ఆరోగ్యమును కాపాడుటకు ప్రతి ఒక్కరు వ్యర్థములను విభజించి కుళ్ళిపోయే స్వభావం గల వాటిని (తడిచెత్త) ఆకుపచ్చ రంగు డబ్బాలో మరియు కుళ్ళిపోని స్వభావం గల వాటిని (పొడిచెత్త) ఎర్ర రంగు డబ్బాలో మీ ఆవరణలోనే భద్రపరిచి పురపాలక సంఘ వాహనమునకు లేదా ఎక్స్‌నోరా రిక్షాకు అందించండి.

ఆకుపచ్చ రంగు డబ్బా

తడిచెత్త - రకాలు
(కుళ్ళిపోయే స్వభావము కలవి)

1. మిగిలిన అన్నము, కూరలు
2. కోడిమాంసము, చేపలు, మాంసము తిన్న తరువాత మిగిలిన ఎముకలు, వ్యర్థ పదార్థాలు, అన్నము, కోడి గ్రుడ్డు పొట్టు
3. కూరగాయల తుక్క
4. కొబ్బరి చిప్పలు, బోండాలు, కొబ్బరి పీచు, వెంట్రుకలు
5. పనికిరాని చీపురులు, కాచిన కాఫీ మరియు టీ పొడి
6. వంటగదిలో ఉత్పత్తి అయ్యే పదార్థాలు, అరటి ఆకులు, ఉల్లిపాయల పొట్టు, వాడిన పూలు
7. పెరట్లో నుండి వచ్చే ఆకులు, వ్యర్థపు మొక్కలు
8. బొగ్గులు, బూడిద, పండ్ల తొక్కలు
9. బల్లులు, జిల్ల పురుగులు, ఇతర పురుగులు

ఎర్ర రంగు డబ్బా

పొడి చెత్త - రకాలు
(కుళ్ళిపోని స్వభావము కలవి)

1. చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ సంచులు, పాలితిన్ కవర్లు
2. గాజు సీసాలు, ప్లాస్టిక్ సీసాలు
3. పనికిరాని గుడ్డలు, గుడ్డముక్కలు
4. చెప్పులు, బ్యాగులు
5. వైర్లు, వాటర్ బాటిల్స్
6. చాక్లెట్ పేపర్‌లు, పాన్‌పరాగ్ పేపర్స్
7. సబ్బు కవర్లు, వాడిన బ్యాటరీలు
8. పనికిరాని నోట్‌బుక్స్
9. అట్టలు, అట్టపెట్టెలు
10. బల్బులు, ట్యూబ్‌లు
11. టూత్‌పేస్టు, పౌడర్ డబ్బాలు
12. అన్ని రకాల ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలు, పాల ప్యాకెట్స్
13. షేవింగ్ మిషన్లు, బ్లేడ్స్

శ్రీ ఎస్. నాగభూషణ్ రావు
స్పెషల్ ఆఫీసర్ - ఉప్పల్ కలాన్ పురపాలక సంఘం



శ్రీ ఎం.ఎస్.సోమరాజు
కమీషనర్ - ఉప్పల్ కలాన్ పురపాలక సంఘం

సకాలంలో పన్నులు చెల్లించండి - పురపాలక సంఘ అభివృద్ధికి తోడ్పడండి

ఉప్పల్ కలాన్ పురపాలక సంఘం, రంగారెడ్డి జిల్లా.

మనసు ఫౌండేషన్

పుస్తకాల పరిశీలనాపట్టిక

పుస్తకం సంఖ్య	KLV01A388
పుస్తకం పేరు	కాలజ్ఞానము
తారీఖు	25-8-2023
ముందు అట్ట	yes
వెనుక అట్ట	yes
మొత్తం పేజీలు	37
పెద్ద సైజు పేజీలు	NO
ఖాళీ పేజీలు	NO
లేని పేజీలు	NO
తయారు చేసినది	Mounika
పేజీలు విడదీసినది	Mounika
స్కాన్ చేసినది	Mounika
పరీక్ష చేసినది	AMRUTHA
పేజీలు సరిచూసినది	
బైండింగు చేసినది	
ప్యాకింగు చేసినది	
స్కాన్ చెయ్యనివి	
తప్పులు	NO
పరిస్థితి	Good